http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 3 మార్చి 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి




- పశ్చిమాసియాలో ఉద్రిక్తత
- తెలంగాణ పౌరుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు
- తెలంగాణ పౌరులకు ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరిన సీఎం రేవంత్



## యుద్ధం వేళ, ఇరాన్ తాత్కాలిక రక్షణ మంత్రిగా మాజిద్ నియామకం

- ఇజ్రాయెల్, అమెరికా దాడిలో మృతి చెందిన రక్షణ మంత్రి అమీర్
- తాత్కాలికంగా మాజిద్ ఎబ్‌నెల్‌రెజాకు బాధ్యతలు అప్పగించిన ఇరాన్
- ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌లో జనరల్‌గా ఉన్న మాజిద్

## ప్రధాని పదవి చేపట్టేందుకు సిద్ధమే



- రాహుల్ ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నానమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ ప్రధానులు అయ్యారు
- కాబట్టి ఆయనకు ప్రధాని పదవిపై వ్యామోహం లేదు
- కానీ, ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో రాహుల్ ప్రధాని కావాల్సిన అవసరం ఉంది
- దేశం కోసమైనా ప్రధాని కావాల్సిందే.. తాను ముఖ్యమంత్రిగా అడగడం లేదు
- ఓ కాంగ్రెస్ కార్యకర్తగా కోరుకుంటున్నా : సీఎం రేవంత్ రెడ్డి



**వికారాబాద్**

అనంతగిరి హిల్స్‌లో నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ ముగింపు సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ప్రధాని పదవి చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తొలుత సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. రాహుల్ ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నానమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ ప్రధానులు అయ్యారని, కాబట్టి ఆయనకు ప్రధాని పదవిపై వ్యామోహం లేదని అన్నారు. కానీ, ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో రాహుల్ ప్రధాని కావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. దేశం కోసమైనా ప్రధాని కావాల్సిందేనని, తాను ముఖ్యమంత్రిగా అడగడం లేదని, ఓ కాంగ్రెస్ కార్యకర్తగా కోరుకుంటున్నానని అన్నారు. ఆయన ప్రధాని పదవి చేపట్టేలా కృషి చేయాలని నేతలకు పిలుపునిచ్చారు. రేవంత్ అభ్యర్థనపై స్పందించిన రాహుల్ గాంధీ.. మోదీపై యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ - మిగతా3లో

## టీ20 ప్రపంచకప్‌లో కెనడా ఆడడం సంతోషం కలిగించింది

- భారత్-కెనడా సీఈవోల ఫోరమ్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- టీ20 మ్యాచ్‌లా ఇరు దేశాల బంధం ముందుకు సాగాలని ఆకాంక్ష
- కెనడా ప్రధాని మార్క్ కార్నీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన మోదీ
- భారత్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో కెనడా పాల్గొనడంపై హర్షం



## ఆ మూడు యుద్ధ విమానాలను కువైట్ పొరపాటున కూల్చింది


- కువైట్ గగనతలంలో పొరపాటున అమెరికా విమానాల కూల్చివేత
- ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో పాల్గొన్న మూడు ఎఫ్-15 విమానాలు ధ్వంసం
- ఇరాన్ దాడుల సమయంలో శత్రువులుగా భావించి కాల్పులు
- ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డ ఆరుగురు సిబ్బంది



## గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వేలాదిమంది భారతీయులు

- వారి భద్రతపై ఆందోళనలు
- తీసుకొచ్చేందుకు కేంద్రం కసరత్తు
- గల్ఫ్ దేశాల్లో నిలిచిపోయిన విమాన సర్వీసులు
- ఆ దేశాల్లో ఇరుక్కుపోయిన వేలాది భారతీయులు
- వారిని స్వదేశానికి తీసుకొచ్చే దిశగా కేంద్రం కసరత్తు





## ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో రాజకీయ దుమారం

- ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు
- దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి
- కాంగ్రెస్ ఆమోదం లేకుండానే ట్రంప్ నిర్ణయం
- ట్రంప్ పై సెనేటర్ల విమర్శలు



## అన్నీ సర్టిఫికెట్లు ఆన్‌లోనే

- అధికారుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు
- రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద ఆదాయ ధ్రువపత్రాల జారీ ప్రక్రియ
- దశలవారీగా కుల, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాలు సులువుగా జారీ చేసే విధానం
- ఇబ్బందులు దూరం చేసేలా ప్రభుత్వ విధానం

**హైదరాబాద్**

చదువు కోసం, ఉద్యోగాల కోసం ఇన్‌కం సర్టిఫికెట్ కావాలంటే మీసేవ కేంద్రంలో అప్లై చేసుకుని ఆ తర్వాత ఆ దరఖాస్తుకు జత చేసిన ఆధార్, రేషన్‌కార్డు, ఇతర పత్రాలతో రెవెన్యూ ఆఫీసుకు వెళ్లి సిబ్బందిని బతిమాలే రోజులు త్వరలోనే దూరం కానున్నాయి. మీ సేవ కేంద్రం ద్వారా అప్‌లోడ్ చేసిన పేపర్ల ఆధారంగా ఎక్కడికీ వెళ్లకుండానే సర్టిఫికెట్లు - మిగతా3లో

## ఈ వేసవిలో భానుడి భగభగలు

- వడగాల్పుల ముప్పు
- ఆ 3 జిల్లాలకు ఐఎండీ హెచ్చరికలు
- తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు
- హైదరాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్‌లకు హెచ్చరికలు
- వెల్లడించిన భారత వాతావరణ శాఖ
- అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ సూచనలు



**హైదరాబాద్**

దేశవ్యాప్తంగా ఈ ఏడాది వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా తీవ్రత ఉండనుందని, పగలు, రాత్రి వేళల్లో సాధారణం కన్నా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని శనివారం విడుదల చేసిన వెదర్ ఔట్‌లుక్‌లో తెలిపింది. తెలంగాణలో మార్చి-మే నెలల మధ్య ఎండ తీవ్రతతో పాటు వడగాలులు వీచే రోజుల సంఖ్య ఎక్కువగానే ఉంది. అలాగే మార్చి నెలలో అధిక ఉష్ణోగ్రతలతో పాటుగా వర్షపాతం కూడా నమోదయ్యే అవకాశం ఉంది. దీని వల్ల వేడిగాలులు సాధారణ స్థితిలోనే నమోదవుతాయి. ఏప్రిల్ నుంచి మే నెల వరకు పగలు, రాత్రి వేళలో - మిగతా3లో



## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి చేశాం

- దాడి తర్వాత నెతన్యాహు పరిస్థితి ఏమిటన్నది తెలియదు
- ఇరాన్ సంచలన ప్రకటన
- నెతన్యాహు కార్యాలయంపై ఖైబర్ క్షిపణులతో దాడి చేశామన్న ఇరాన్
- దాడి తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని పరిస్థితిపై సస్పెన్స్
- అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే విరుచుకుపడుతున్నామన్న ఐఆర్‌జీసీ

# ఆ మూడు యుద్ధ విమానాలను కువైట్ పొరపాటున కూల్చింది

కువైట్ గగనతలంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఇరాన్ పై ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న మూడు అమెరికా ఎఫ్–15ఈ స్ట్రైక్ ఈగల్ యుద్ధ విమానాలు కుప్పకూలాయి. ఈ విమానాలను తామే కూల్చామని ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇవి శత్రువుల దాడిలో కూలిపోలేదని.. మిత్రదేశమైన కువైట్ ఎయిర్ డిఫెన్స్ దళాలే వీటిని పొరపాటున కూల్చేశాయని అమెరికా సైన్యం ఓ ప్రకటన చేసింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారికంగా ధృవీకరించింది. అమెరికా కాలమానం ప్రకారం మార్చి 1వ తేదీ రాత్రి 11:03 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో ఇరాన్ నుంచి యుద్ధ విమానాలు, డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో దాడులు జరుగుతున్నాయి. ఈ తీవ్ర ఉద్రిక్తతల నడుమ.. అమెరికా విమానాలను శత్రువుల విమానాలుగా పొరబడిన కువైట్ బలగాలు కాల్పులు జరపడంతో అవి కూలిపోయాయి. దీన్నే సైనిక పరిభాషలో 'ఫ్రెండ్లీ ఫైర్' అంటారు. అదృష్టవశాత్తు మూడు విమానాల్లోని మొత్తం ఆరుగురు పైలెట్లు (ఎయిర్ క్రూ) పారాచూట్ల ద్వారా సురక్షితంగా కిందకు దిగారు. వారిని వెంటనే రక్షించామని, ప్రస్తుతం వారంతా ఆరోగ్యంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కువైట్ స్పందించిందని.. ఇది పొరపాటున జరిగిన చర్యగా అంగీకరించిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్లిష్ట సమయంలో కువైట్ రక్షణ దళాలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అమెరికా పేర్కొంది. ఘటనకు దారితీసిన పూర్తి కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.



# గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వేలాదిమంది భారతీయులు



ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ నేపథ్యంలో చాలా పశ్చిమాసియా దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. ఈ జాబితాలో ఇరాన్, ఇజ్రాయెల్‌తో పాటు ఇరాక్, సిరియా, ఖతర్, బహ్రెయిన్, కువైట్ ఉన్నాయి. ఇక పాక్షికంగా గగనతలాన్ని మూసివేసిన దేశాల లిస్టులో యూఏఈ, సౌదీ అరేబియా, జోర్డాన్ ఉన్నాయి. ఇరాన్, ఇరాన్ సమర్థిత మిలిటెంట్లు అరబ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలతో పాటు ఎయిర్ పోర్టులు, హోటళ్లపైనా డ్రోన్లు, మిస్సైళ్లతో దాడులు చేస్తున్నారు. దీంతో దుబాయ్, అబుదాబి, దోహా సహా గల్ఫ్ దేశాల్లోని చాలా ఎయిర్‌పోర్టులను మూసివేశారు. 1,000కిపైగా విమాన సర్వీసులను రద్దు చేశారు. దీనివల్ల ప్రతిరోజు సగటున 90వేల మంది ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో వేలాది మంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయారు. వీరిలో ఉద్యోగాలు చేస్తున్నవారు, టెక్ నిపుణులు, విద్యార్థులు, పర్యాటకులు ఉన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధం విస్తరిస్తున్న తరుణంలో అక్కడున్న భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

**కర్ణాటక ముందడుగు!**

మిడిల్ ఈస్ట్ దేశాల్లోని భారతీయుల భద్రత అంశాన్ని తొలుత కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్రాల్లో కర్ణాటక ఒకటి. దీనిపై భారత విదేశాంగ శాఖ, పౌర విమానయాన శాఖలకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలిని రజనీశ్ వివరణాత్మక నివేదికను అందించారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ఉన్న పరిస్థితులు, అక్కడి భారతీయుల భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్న అంశాన్ని అందులో హైలైట్ చేశారు. కర్ణాటక రాష్ట్ర సర్కారు తన అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థను ఇప్పటికే యాక్టివేట్ చేసిందని కేంద్రానికి తెలిపారు. రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం ద్వారా 24 గంటల హెల్ప్ లైన్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**ఎయిర్‌లిఫ్ట్ ఆపరేషన్ ప్రారంభించాలి!**

"ఇరాన్‌పై అమెరికా – ఇజ్రాయెల్ దాడుల తరువాత మిడిల్ ఈస్ట్‌లో సైనిక ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీంతో గల్ఫ్ దేశాల్లో ఉన్న పంజాబీలు, భారతీయుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. చాలామంది భారతీయులు అక్కడ చిక్కుకుపోయారు. వాళ్లను వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావాలి. ఈదిశగా చొరవ చూపాలని నేను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేస్తున్నాను. విమాన మార్గాలను తిరిగి తెరిచిన వెంటనే, భారతీయ పౌరులను సురక్షితంగా ఇండియాకు తీసుకురావడానికి ప్రత్యేక ఎయిర్‌లిఫ్ట్ ఆపరేషన్ ప్రారంభించాలని కోరుతున్నాను" అని పంజాబ్‌కు చెందిన శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ పేర్కొన్నారు.

**కేంద్రాన్ని సాయం కోరాం : కేరళ**

"మిడిల్ ఈస్ట్‌లోని చాలా దేశాల్లో ఎయిర్ పోర్టులను మూసివేశారు. దీంతో అజర్‌బైజాన్ నుంచి షార్జా మీదుగా కువైట్‌కు వెళ్లాల్సిన ఒక విమానం కరాచీ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఆ విమానంలో కేరళలోని పాలక్కడ్‌కు చెందిన ఒక కుటుంబం సహా మొత్తం ఎనిమిది మంది భారతీయులు ఉన్నారు. దీనిపై మేం భారత విదేశాంగ శాఖతో సంప్రదింపులు జరిపాం. ఆ విమానంలోని భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావాలని కోరాం. కొలంబో మార్గం ద్వారా వారిని కేరళకు చేర్చాలని విన్నవించాం" అని కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రవాస భారతీయుల సంక్షేమ విభాగం ఎన్ఓఆర్‌కేఏ రూట్స్ సంస్థ వెల్లడించింది.

**భారత ప్రభుత్వం ఏం చేస్తోంది?**

మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో భారత ప్రధాని మోదీ మాట్లాడారు. ఈవివరాలతో ఒక ప్రకటనను భారత ప్రధానమంత్రి విడుదల చేశారు. ఈ క్లిష్ట సమయాల్లో యూఏఈకి భారతదేశం సంఘీభావంగా నిలుస్తుందన్నారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ దాడుల వల్ల జరిగిన ప్రాణనష్టానికి మోదీ సంతాపం తెలిపారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించడం, ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వానికి మద్దతు ఇస్తామని వెల్లడించారు.

**భారతీయులను తీసుకురావడంపై చర్చలు**

"ప్రస్తుతం మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితి అస్థిరంగా, ఆందోళన కరంగా ఉంది. ఇలాంటప్పుడు విమాన సర్వీసుల రాకపోకలు ముప్పును కలిగిస్తాయి. అయితే, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంపై మేం దృష్టి సారించాం. దీనిపై అత్యున్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. తప్పకుండా ప్రవాస భారతీయులకు ప్రభుత్వం మద్దతను అందిస్తుంది" అని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు.

**భారతీయ పౌరులకు సహాయం చేయడానికి చర్యలు : భద్రతా కేబినెట్ కమిటీ**

మిడిల్ ఈస్ట్‌లో సైనిక ఘర్షణ, భారతీయ పౌరుల భద్రతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన భద్రతా కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ఈ కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిణామాల వల్ల ప్రభావితం అవుతున్న భారతీయ పౌరులకు సహాయం చేయడానికి అవసరమైన, ఆచరణీయమైన చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాలన్నింటినీ ఆదేశాలు జారీచేసింది. గల్ఫ్ దేశాల మీదుగా రాకపోకలు సాగించే భారతీయ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రాంతీయ భద్రత, వాణిజ్య కార్యకలాపాలపై పడే ప్రభావాలపైనా ఈ సమావేశంలో చర్చించారు.

**మేం దుబాయ్‌లో ఇరుక్కుపోయాం**

"మేం హాలిడే ట్రిప్ కోసం కుటుంబాలతో కలిసి దుబాయ్‌కు వచ్చాం. మార్చి 1న మేం రాజస్థాన్‌కు తిరిగి వెళ్లాల్సి ఉంది. కానీ అకస్మాత్తుగా విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. దీంతో దుబాయ్‌లోని హోటల్‌లో ఉంటున్నాం. ఇక్కడ హోటల్ ఛార్జీలు, అదనపు ట్యాక్సులు భారీగా ఉన్నాయి. ఆహార ఏర్పాట్లకూ బాగానే ఖర్చు వస్తోంది. ప్రస్తుతం దుబాయ్‌లో అత్యవసర సేవలు మాత్రమే నడుస్తున్నాయి. దాడుల భయంతో మేం హోటల్ బయటికి వెళ్లడం లేదు. మాలాగ విదేశాల్లో ఇరుక్కుపోయిన భారతీయ టూరిస్టులకు భారత ప్రభుత్వం మద్దతును అందించాలి" అని రాజస్థాన్‌లోని బరాన్ జిల్లాకు చెందిన వ్యాపారులు నరేంద్ర ఖండేల్వాల్, నావల్ కిశోర్ గార్గ్ ఇంటర్నెట్ కాల్ ద్వారా చెప్పారు.

**వాళ్లు సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నాం**

"మా కుటుంబం దుబాయ్‌లో సురక్షితంగానే ఉంది. కానీ విమానాల రాకపోకలకు సంబంధించిన పరిస్థితి అస్పష్టంగా ఉండటంతో ఆందోళన కలుగుతోంది. ఇక్కడి బంధువులు, శ్రేయోభిలాషులు నిరంతరం వాళ్లతో మాట్లాడుతున్నారు. వారు సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నారు" అని రాజస్థాన్‌లోని బరాన్ జిల్లాకు చెందిన నావల్ కిశోర్ గార్గ్ సోదరుడు పవన్ కుమార్ తెలిపారు.

**దుబాయ్‌లో చిక్కుకున్న 23 మహారాష్ట్ర పౌరులు**

"మహారాష్ట్రలోని ఠాణె నుంచి 23 మంది కలిసి దుబాయ్ టూర్‌కు వచ్చాం. ఈ టూర్‌కు వచ్చిన వారిలో 12 మంది సీనియర్ సిటిజన్లు ఉన్నారు. మార్చి 1నే మేం మహారాష్ట్రకు తిరిగి చేరాల్సి ఉంది. కానీ అకస్మాత్తుగా దుబాయ్‌లో విమాన సర్వీసులు రద్దయ్యాయి. భారతదేశానికి సురక్షితంగా తిరిగి వెళ్లడానికి మాకు సహాయాన్ని అందించాలని భారత విదేశాంగ శాఖను కోరాం. ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం మాకు ఆర్థిక, రవాణా సహాయాన్ని చేయాలి" అని దుబాయ్‌లో చిక్కుకున్న రమేష్ ధల్పే తెలిపారు.

**80 మందికిపైగా విద్యార్థులు అక్కడే ఇరుక్కుపోయారు**

"మేం మహారాష్ట్రలోని పుణెలో నిర్వహించే ఇందిరా స్కూల్ ఆఫ్ బిజినెస్ స్టడీస్‌కు చెందిన 80 మందికిపైగా ఎంబీఏ విద్యార్థులు, నలుగురు ఫ్యాకల్టీ సభ్యులు దుబాయ్ టూరుకు వెళ్లారు. విమాన సర్వీసులు రద్దు కావడంతో వాళ్లంతా దుబాయ్‌లోని హోటల్‌లో ఉంటున్నారు. ఈ సమాచారాన్ని మేం భారత విదేశాంగ శాఖ, పౌర విమానయాన శాఖలకు అందించాం. వారిని భారత్‌కు తీసుకొచ్చే ఏర్పాట్లు చేయమని కోరాం" అని ఇందిరా స్కూల్ ఆఫ్ బిజినెస్ స్టడీస్ ఛైర్‌పర్సన్ తరితా శంకర్, డీన్ జనార్ధన్ పవార్ తెలిపారు.

**చేతిలో దిర్హాంలు లేక అవస్థలు పడుతున్నాం**

"నేను పంజాబ్‌లోని బటిండాలో ఉన్న ఒక విద్యాసంస్థలో ప్రిన్సిపల్‌ను. మేం దుబాయ్ టూరుకు వచ్చి ఇరుక్కుపోయాం. అకస్మాత్తుగా విమాన సర్వీసును రద్దు చేశాం. ఇలా జరుగుతుందని మాకు తెలియదు కదా. దుబాయ్ టూర్ ఇక ముగుస్తుందని, మేం దిర్హాం కరెన్సీ మొత్తం ఖర్చు చేశాం. ఇప్పుడు మా చేతిలో దిర్హాం కరెన్సీ లేదు. దీంతో ఖర్చుల కోసం ఇబ్బంది అవుతోంది. కనీసం మెడిసిన్స్ కొనలేకపోతున్నాం. చాలామంది ప్రయాణికులు అనారోగ్యంతో ఉన్నారు. మాకు సహాయం చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాం" అని నీరు గార్గ్ తెలిపారు.

**దుబాయ్ ఎయిర్‌పోర్టు దగ్గరే పేలుడు జరిగింది : పీవీ సింధు**

తాను ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌కు వెళ్తుండగా దుబాయ్ ఎయిర్‌పోర్టులో ఇరుక్కుపోయానంటూ ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. కొన్ని గంటల క్రితం ఎయిర్‌పోర్టు సమీపంలో ఒక పేలుడు జరిగిందని ఆమె తెలిపారు. తన కోచ్ నిలబడిన ప్రదేశానికి దగ్గరలోనే ఆ పేలుడు జరగడంతో ఆందోళనకు గురయ్యామన్నారు. పేలుడు జరిగిన ప్రదేశంలోని మంటలు, పొగలను చూశామని సింధు చెప్పారు. ప్రస్తుతం తాము ఎయిర్ పోర్టు లోపల ఉన్నామని ఆమె వెల్లడించారు. దుబాయ్‌లోని పరిస్థితులను చూస్తుంటే ఆందోళనగా ఉందని పేర్కొన్నారు.

**మేమున్న హోటల్ సమీపంలోనే పేలుడు జరిగింది : సినీ నిర్మాత రాజ్ చక్రవర్తి**

"నేను, నా భార్య శుభశ్రీ గంగూలీ, కుమారుడు కలిసి దుబాయ్ టూర్‌కు వచ్చాం. ప్రస్తుతం పామ్ జుమేరాలో ఉన్నాం. మా హోటల్‌కు సమీపంలోనే భారీ పేలుడు జరిగింది. అత్యవసరాలు ఉంటే తప్ప ఇంటి నుంచి బయటికి వెళ్లొద్దని ఇక్కడి అధికార వర్గాలు మాకు సూచించాయి. పేలుళ్ల వల్ల ఆందోళన కలుగుతోంది. ఈ దాడులు ఆగి విమాన సర్వీసులు త్వరగా ప్రారంభం కావాలని కోరుకుంటున్నాం" అని సినీ నిర్మాత రాజ్ చక్రవర్తి తెలిపారు.

**నిజంగా ఇది భయంగొలిపే పరిస్థితి : నటి ఇషా గుప్తా**

"నిజంగా ఇది భయంగొలిపే ఉద్రిక్త పరిస్థితి. మా భద్రత కోసం యూఏఈ అధికారులు అన్ని చర్యలు చేపడుతున్నారని మేం విశ్వసిస్తున్నాం. దుబాయ్‌లో ఇరుక్కుపోయిన ప్రతి ఒక్కరి కోసం మేం ప్రార్థిస్తున్నాం. వీలైనంత త్వరగా ఇండియాకు చేరుకుంటామని భావిస్తున్నాం. మేం దుబాయ్‌లో సేఫ్‌గానే ఉన్నాం" అని నటి ఇషా గుప్తా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

**మేం బయటికి వెళ్లి భోజనం చేసి వచ్చాం : కీత్ సెక్వీరా, రోచెల్ రావు**

"ఇరాన్ దాడులు చేస్తున్నప్పటికీ, దుబాయ్‌లో సాధారణ జనజీవితానికి పెద్దగా అవాంతరాలు కలగడం లేదు. ఇక్కడ ఎలాంటి భయమూ లేదు. మేం నిర్భయంగా బయటికి వెళ్లి భోజనం చేసి వచ్చాం. యూఏఈ ప్రభుత్వం పరిస్థితిని సమర్థంగా కంట్రోల్ చేస్తోంది. సాధారణ సమయాల కంటే ఇప్పుడే ఇక్కడి వీధుల్లో జనం ఎక్కువగా ఉన్నారు. అయితే ఈ సైనిక ఉద్రిక్తతలు ఎలాంటి మలుపును తీసుకుంటాయి అనే దాని కోసం అందరూ వేచిచూస్తున్నారు" అని గతంలో బిగ్ బాస్ షోలో పోటీపడిన కీత్ సెక్వీరా, రోచెల్ రావు పేర్కొన్నారు.

**గత రాత్రి నాకు నిద్ర పట్టలేదు : నటి నర్గిస్ ఫక్రీ**

"నేను కూడా దుబాయ్‌లో ఇరుక్కుపోయాను. దీంతో మానసిక ఆందోళన కలుగుతోంది. తదుపరిగా ఏం జరుగుతుందో అనే కలవరం వెంటాడుతోంది. గత రాత్రి నేను ప్రశాంతంగా నిద్ర పోలేకపోయాను. దుబాయ్‌పై ఇరాన్ దాడులు జరుగుతుండటంతో, నా మైండ్ అలా హైఅలర్ట్‌లో ఉండిపోయింది" అని పేర్కొంటూ నటి నర్గిస్ ఫక్రీ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు.

## యుద్ధం వేళ, ఇరాన్ తాత్కాలిక రక్షణ మంత్రిగా మాజిద్ నియామకం



ఇరాన్ తాత్కాలిక రక్షణ మంత్రిగా ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌జనరల్‌గా ఉన్న మాజిద్ ఎబ్‌నెల్‌రెజా నియమితులయ్యారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ నిర్ణయం మేరకు మాజిద్‌ను రక్షణ మంత్రిగా నియమించినట్లు ఇరాన్ అధ్యక్షుడి ప్రతినిధి 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. మూడు రోజులుగా అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య దాడులు, ప్రతిదాడులు కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఇరాన్ గల్ఫ్ దేశాలలోని అమెరికా స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకుంది. దీంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ, ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే, ఇతర ముఖ్య నాయకులు మృతి చెందారు. రక్షణ మంత్రి మృతి చెందిన నేపథ్యంలో తాత్కాలికంగా ఆ బాధ్యతలను మాజిద్‌కు అప్పగించారు. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఇరాన్‌లో 555 మంది మృతి చెందగా, 700 మందికి పైగా గాయపడ్డారు. ఇజ్రాయెల్‌లోనూ పలువురు మృతి చెందారు.

## ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో రాజకీయ దుమారం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న సంచలన నిర్ణయంతో మధ్యప్రాచ్యం ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్‌లో పాలన మార్పు లక్ష్యంగా ఆ దేశంపై భారీ సైనిక దాడులకు ట్రంప్ ఆదేశించారు. ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన ఈ భీకర దాడుల్లో ఇరాన్ సర్వోన్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ సహా పలువురు ఉన్నతాధికారులు మరణించారు. ఈ పరిణామంతో ఆగ్రహించిన ఇరాన్ తక్షణమే ప్రతీకార దాడులకు దిగడంతో మధ్యప్రాచ్యంలో పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ దాడుల్లో ఇప్పటికే ముగ్గురు అమెరికా సైనికులు మరణించినట్లు సమాచారం. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. అయితే, ఈ దాడుల కోసం అధ్యక్షుడు ట్రంప్ కాంగ్రెస్ అనుమతి తీసుకోకపోవడం అమెరికాలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. డెమోక్రాట్లతో పాటు సొంత రిపబ్లికన్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు కూడా ట్రంప్ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని, చట్టవిరుద్ధ యుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. "ఇది అమెరికా కాంగ్రెస్‌పై జరిగిన దాడి. ఎలాంటి తక్షణ ముప్పు లేనప్పుడు అధ్యక్షుడు చట్టవిరుద్ధంగా యుద్ధం ప్రకటించారు. గతంలో జార్జ్ డబ్ల్యూ బుష్ కాంగ్రెస్‌తో సంప్రదించే నిర్ణయం తీసుకున్నారు" అని కాలిఫోర్నియా డెమోక్రాట్ ప్రతినిధి రో ఖన్నా తీవ్రంగా విమర్శించారు. కెంటకీ రిపబ్లికన్ ప్రతినిధి థామస్ మాసీ, సెనేటర్ రాండ్ పాల్ వంటి వారు కూడా ఈ యుద్ధానికి వ్యతిరేకంగా గళం విప్పారు. యుద్ధం ప్రకటించే అధికారం కేవలం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని, ఇది 'అమెరికా ఫస్ట్' విధానం కాదని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యకు వ్యతిరేకంగా ఓటింగ్ జరపాలని, ఇందుకోసం కాంగ్రెస్‌ను తక్షణమే సమావేశపరచాలని పలువురు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వారం మధ్యలో దీనిపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. అయితే, స్పీకర్ మైక్ జాన్సన్, సెనేట్ మెజారిటీ లీడర్ జాన్ థూన్ వంటి రిపబ్లికన్ అగ్ర నాయకులు ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించారు. అధ్యక్షుడికి రాజ్యాంగబద్ధంగా ఈ అధికారం ఉందని వారు వాదిస్తున్నారు. మరోవైపు, ఇరాన్ తన ప్రతీకార దాడులను ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై విస్తరిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి.

## టీ20 ప్రపంచకప్‌లో కెనడా ఆడడం సంతోషం కలిగించింది



ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ సోమవారం న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా–కెనడా సీఈవోల ఫోరమ్'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఇరు దేశాల సంబంధాలను క్రికెట్‌తో పోల్చుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2023లో ఖలిస్తానీ వేర్పాటువాద కార్యకలాపాల కారణంగా దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకునే దిశగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "మీలో చాలామంది క్రికెట్‌ను గమనిస్తూనే ఉంటారు. భారత్ వేదికగా జరుగుతున్న టీ20 వరల్డ్ కప్‌లో కెనడా జట్టు ఆడటం మనందరికీ ఎంతో సంతోషాన్నిచ్చింది. టీ20 క్రికెట్‌లో వేగవంతమైన నిర్ణయాలు, భయంలేని స్ట్రోక్స్, మ్యాచ్ విన్నింగ్ పార్ట్‌నర్‌షిప్‌లు ఎలా ఉంటాయో.. అలాగే భారత్, కెనడా కూడా కలిసి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటాయి" అని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. మరోవైపు, భారత్‌లో జరిగిన 2026 ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో కెనడా ప్రదర్శన అంతంతమాత్రంగానే సాగింది. గ్రూప్–డిలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ వంటి జట్లతో పోటీపడిన కెనడా.. ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ ఓటమిపాలై గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో చివరి ఓవర్ వరకు పోరాడినా 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. బ్యాటింగ్‌లో అప్పుడప్పుడు మెరుపులు మెరిపించినా, నిలకడలేమి కారణంగా సూపర్–8 రేసులోకి రాలేకపోయింది.

## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి చేశాం

మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు మరింత ముదురుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భీకర పోరు సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకోగా, పరిస్థితి ఊహించని మలుపులు తిరుగుతోంది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఆశ్చర్యకరమైన రీతిలో క్షిపణి దాడి చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సంచలన ప్రకటన చేసింది. ఈ దాడిలో అత్యంత శక్తివంతమైన 'ఖైబర్' మిస్సైళ్లను వినియోగించినట్లు ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. నెతన్యాహు కార్యాలయంతో పాటు ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ కమాండర్ హెడ్‌క్వార్టర్స్‌ను కూడా తాము టార్గెట్ చేశామని, ఈ దాడి తర్వాత నెతన్యాహు పరిస్థితి ఏంటన్నది తెలియదని ఐఆర్జీసీ పేర్కొంది. ఈ ప్రకటన అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. తమ ప్రకటనలో ఇజ్రాయెల్ ప్రధానిని 'క్రిమినల్'గా అభివర్ణిస్తూ, జియోనిస్ట్ పాలన అంతమే తమ లక్ష్యమని ఇరాన్ ఆర్మీ స్పష్టం చేసింది. గత శనివారం అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన భారీ వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో రగిలిపోతున్న ఇరాన్, దీనికి ప్రతీకారంగానే తాము ఈ విధ్వంసకర దాడులకు దిగుతున్నట్లు ప్రకటించింది. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల వల్ల ఇరాన్‌లో ఇప్పటివరకు 555 మంది మరణించినట్లు ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ గణాంకాలను విడుదల చేసింది. ఇది ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద విషాదంగా మారడంతో, ఆ దేశం ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. తాజా దాడుల్లో తెల్ అవీవ్‌లోని ప్రధాని కార్యాలయంతో పాటు హైఫాలోని కీలక భద్రతా, సైనిక కేంద్రాలు, తూర్పు జెరూసలెంపై కూడా ఇరాన్ క్షిపణులు దూసుకొచ్చాయి. జెరూసలెం పరిసరాల్లో భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు ఏఎఫ్‌పీ (ఏఎఫ్ పీ) జర్నలిస్టులు రిపోర్ట్ చేశారు. అయితే, ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) మాత్రం ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామని ప్రకటించింది. ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణులను తమ ఐరన్ డోమ్, ఇతర రక్షణ వ్యవస్థలు గాల్లోనే అడ్డుకున్నాయని, ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ఇజ్రాయెల్ వర్గాలు తెలిపాయి. ఈ యుద్ధం ఇప్పుడు కేవలం ఇరు దేశాలకే పరిమితం కాకుండా గల్ఫ్ ప్రాంతం మొత్తానికి విస్తరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# అన్నీ సర్టిఫికెట్లు ఆన్‌లోనే

-మొదటిపేజీ తరువాయి
జారీచేసే పారదర్శక సేవలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పైలట్ ప్రాజెక్టు కింద తొలుత అత్యవసరంగా భావించే ఇన్?కం సర్టిఫికెట్ జారీ ప్రారంభంగా కాగా దశలవారీగా క్యాస్ట్, రెసిడెన్సీ వంటి ఇతర ధ్రువపత్రాలు సులువుగా జారీ చేసే విధానం అందుబాటులోకి తీసుకురానున్నారు. పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు ప్రతి వ్యక్తి ఏదో ఒక సందర్భంలో రెవెన్యూ ఆఫీస్‌లలో అడుగుపెట్టాల్సి ఉంటుంది. ఇదే అదునుగా అక్కడ కొంతమంది సిబ్బంది అమాయకుల అవసరాలను ఆసరాగా చేసుకుని అన్ని సవ్యంగానే ఉన్నా చేతులను తడపనిదే సర్టిఫికెట్లు జారీ చేయడం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున ఉన్నాయి. మీసేవ ద్వారా దరఖాస్తు సమర్పించినా మళ్లీ కార్యాలయానికి, రెవెన్యూ సిబ్బంది వద్దకు పరుగులు పెడుతున్న తరుణంలో దరఖాస్తుదారుల ఇబ్బందులు దూరం చేసేలా సర్కారు కొత్త విధానం ఊరటనివ్వనుంది.



**ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ**
మీసేవ ద్వారా అప్లై చేస్తే దరఖాస్తు తొలుత గ్రామ రెవెన్యూ పాలనాధికారి(జీపీవో)కి లాగిన్‌లోకి వస్తుంది. ఆయన విచారణ తర్వాత మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఎంఆర్ఐ)కి, తదనంతరం ఆర్ఐ నేరుగా డిప్యూటీ తహసీల్దార్(డీటీ) లాగిన్‌కి చేరవేరుస్తారు. ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తుంటారు. దీంతో రెవెన్యూ సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం చేసే వీలుండదు. ఇప్పటికే చాలా చోట్ల ఆదాయ పత్రాన్ని ఆన్‌లైన్‌లో ధ్రువీకరించే ప్రక్రియ మొదలైందని ఆదిలాబాద్ జిల్లా మీ సేవల విభాగం మేనేజర్ బండి రవి తెలిపారు.

**ఆఫీసులకు రాకుండా పనులు జరగాలి**
ఇటీవల ఐఏఎస్?లతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారానే అన్ని సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తేవాలని అధికారులందరికీ సూచించారు. విద్యుత్ మీటర్, ఇంటి నిర్మాణానికి పర్మిషన్, నల్లా కనెక్షన్ ఇలా ప్రభుత్వం నుంచి పొందాల్సిన అనుమతులు, సేవలకు ప్రజలు ఆఫీసులకు రావాల్సిన అవసరం లేకుండా పనులు జరగాలని ఆదేశాలు జారీ చేశారు. ఏ ఫైలు, ఏ అర్జీ ఎక్కడ ఉందో అప్లికేషన్ చేసిన వ్యక్తి తెలుసుకునే విధంగా సులభమైన పద్ధతులు ఉండాలన్నారు. అలాగే రైతుల భూ సమస్యలు వేగంగా పరిష్కరించే విధంగా ఉండాలన్నారు.

**ఈ-ఆఫీస్, డిజిటల్ గవర్నెన్స్ విధానం అమలు చేయండి**
సమూల మార్పులతో సాంకేతిక సంస్కరణలు అమలు చేసేందుకు సీనియర్ ఐఏఎస్ జయేశ్ రంజన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ వేయాలని సీఎం రేవంత్? రెడ్డి ఆదేశించారు. 3 వారాల్లో కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందించాలని నిర్దేశించారు. ప్రతి విభాగం ఈ-ఆఫీస్ విధానం, డిజిటల్ గవర్నెన్స్ అమలు చేయాలని, అన్ని శాఖలకు సంబంధించిన డేటా నిల్వ చేస్తున్న పాత కాలం సర్వర్?లను వచ్చే 20 ఏళ్లకు సరిపడేలా క్లారిటీతో అప్?గ్రేడ్? చేసుకోవాలని స్పష్టం చేశారు. మహాలక్ష్మి, రేషన్ కార్డులు, రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ వంటి సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ చేరాలన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను వెంటనే అందించాలన్నారు. రేషన్ కార్డులు అప్లై చేసుకునే ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం చెప్పారు.

# తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. తెలంగాణ పౌరుల సహాయం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దీన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విదేశాంగశాఖ, సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో తెలంగాణ భవన్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్ర పౌరులకు ఇబ్బందికర పరిస్థితి ఎదురైతే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని అధికారులు కోరారు.

**సంప్రదించాల్సిన కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు ఇవే : -**
9871999044, 9910014749, 9958322143, 9643723157




పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగువారంతా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను పాటించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఈ ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. అత్యవసర పరిస్థితి ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం చేసుకుంటుందని చెప్పారు. ఇరాన్‌తోపాటు గల్ఫ్ దేశాల్లోని తెలంగాణ వాసుల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తుందని తెలిపారు. కేంద్రంతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులని అప్రమత్తం చేసినట్లు వివరించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని సీఎం ఆకాంక్షించారు. గల్ఫ్ దేశాలకు కార్మికులుగా వెళ్లివారి కళ్లముందే బాంబుల వర్షం కురియడంతో వారిలో ఒక్కసారిగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారంతా స్వస్థలాలకు వచ్చేందుకు తాపత్రయపడుతున్నారు. అయితే ఆయా దేశాల్లో గగనతలం మూసివేయడంతో ఎటూవెళ్లలేని దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇళ్లకు వద్దామనుకుంటే విమాన సర్వీసులన్నీ రద్దయ్యాయి.

**నిలిచిపోయిన అంతర్జాతీయ సర్వీసులు**
పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న కారణంగా ఆదివారం కువైట్, మస్కట్, బహ్రెయిన్, దమ్మామ్?, మదీనా, అబుధాబి, దుబాయ్, షార్జా, జెడ్డా, రియాద్?, దోహా తదితర నగరాల నుంచి హైదరాబాద్?కు రావాల్సిన పలు విమానాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో పాటు ఇక్కడి నుంచి ఆయా ప్రాంతాలకు వెళ్లాల్సిన పలు అంతర్జాతీయ సర్వీసులు కూడా నిలిచిపోయాయి. ఈ రకంగా విమాన సర్వీసులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో శంషాబాద్? విమానాశ్రయంలో ప్రయాణికులు, వాహనాల రద్దీ తగ్గిపోయింది.

**క్షిపణుల వర్షంతో భయాందోళనలు**
మరోవైపు ఇజ్రాయెల్‌తో పాటు సౌదీ అరేబియా, దుబాయ్?, ఖతార్, కువైట్ తదితర గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎయిర్‌బేస్‌లను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ క్షిపణుల వర్షం కురిపిస్తోంది. దీంతో ఆయా దేశాల్లో ఉన్న భారతీయులు భయాందోళనలకు లోనవుతున్నారు. ఈ దేశాల్లో ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పని చేస్తున్నారు. ఇరాన్ వేసిన క్షిపణులు పడే సమయంలో తాము బంకర్లలోకి వెళ్తున్నామని ఇజ్రాయెల్ దేశంలో ఉన్న పలువురు తెలుగువారు సోషల్ మీడియా వేదికగా వీడియోలను షేర్ చేశారు. దుబాయ్‌లో క్షిపణుల దాడిపై సినీ నటుడు మంచు విష్ణు సైతం తన ఎక్స్ ఖాతాలో తెలిపారు.

**వలస కార్మికుల వివరాలు : -**
కామారెడ్డి జిల్లా నుంచి సుమారు 30 వేల మంది ఉన్నారు.
నిజామాబాద్ జిల్లా నుంచి సుమారు 50 వేల మంది ఉన్నారు.
వీరంతా దుబాయ్, బహ్రెయిన్, కువైట్, ఇరాక్, ఇరాన్, ఇజ్రాయెల్, ఖతార్, మస్కట్ ప్రాంతాలకు వలస వెళ్లారు.

**దేవుడిపైనా భారం వేసి బతుకుతున్నాం**
దుబాయ్ విమానాశ్రయానికి దగ్గరలో కామారెడ్డికి చెందిన వంగ బాల్‌రెడ్డి ఓ మాల్‌లో పని చేస్తున్నారు. దీనికి దగ్గరలోనే ఓ సైనిక స్థావరం ఉంది. అయితే బాల్?రెడ్డి పని చేస్తున్న మాల్‌కు సుమారు వంద మీటర్ల దూరంలోనే ఓ బాంబు పేలింది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో దేవుడిపైనా భారం వేసి బతుకుతునామని బాల్‌రెడ్డి కామారెడ్డిలో ఉన్న తన బంధువులతో ఫోన్‌లో పేర్కొన్నారు.


# హోలీలో ఇలా చేస్తే చర్యలే.. ప్రజలకు సజ్జనార్ హెచ్చరిక

**హైదరాబాద్:** నగరంలో హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోలీ నేపథ్యంలో ఈరోజు (సోమవారం) బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీ కార్యాలయం పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం గస్తీ నిర్వహించాలని పోలీసులకు సూచించారు. ఇష్టం లేని వారిపై బలవంతంగా రంగులు పూస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో, పాదచారులు, వాహనాలపై రంగులు చల్లొద్దని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిల ఆటకట్టించేందుకు నగరవ్యాప్తంగా మఫ్టీలో షీ టీమ్స్ నిఘా ఉంటుందన్నారు. ప్రజలు రసాయన రంగులకు బదులు సహజసిద్ధమైనవి వాడాలన్నారు. వేడుకల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని చెప్పారు. రోడ్లపై యువకులు గుంపులుగా తిరుగుతూ న్యూసెన్స్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని సజ్జనార్ హెచ్చరించారు. ప్రస్తుతం రంజాన్ మాసం నడస్తున్న నేపథ్యంలో ముస్లింల ప్రార్థనలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. పీస్ కమిటీల సమన్వయంతో పోలీసులు పనిచేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. హోలీ సందర్భంగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్లు, బార్ అండ్ రెస్టారెంట్లపై ఆంక్షలు విధించినట్లు తెలిపారు. హోలీ పండుగ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తే సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చెస్తామని స్పష్టం చేశారు. నగరంలో ఎక్కడైనా శాంతిభద్రతల సమస్య తలెత్తితే వెంటనే డయల్ 100కు




సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులకు సహకరించి పండుగను సంతోషంగా జరుపుకోవాలని నగర ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ఇతర కీలక అధికారులు పాల్గొన్నారు.

## ఈ వేసవిలో భానుడి భగభగలు



-మొదటిపేజీ తరువాయి
ఎక్కువ వేడి పరిస్థితులు ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో వడగాలుల తీవ్రత అధికంగా ఉండే అవకాశాలున్నాయి. ఈ మేరకు హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అధికారులు తాగునీటి సరఫరాలో లోటుపాట్లు లేకుండా, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆరోగ్యపరమైన నిఘా ఏర్పాటు చేయాలని ఐఎండీ సూచించింది. అదే దేశవ్యాప్తంగా చూస్తే పశ్చిమ రాజస్థాన్, గుజరాత్, పంజాబ్, హరియాణా, తూర్పు ఉత్తర్?ప్రదేశ్?, మహారాష్ట్ర, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తర కర్ణాటక, ఉత్తర తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వడగాలుల ప్రభావం ఉంటుందని ఐఎండీ తెలిపింది.

**పొదుపుగా వాడండి**
ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీలను 25 డిగ్రీల వద్దే నడుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంవత్సరంలో వేసవిలో ఎండతో పాటుగా వడగాలుల బెడద తప్పదని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ సీజన్?లో ప్రజలు కూలర్లు, ఏసీల వినియోగానికి పోటీ పడతారు. ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద తెల్ల రేషన్‌కార్డుదారులకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్లులు జారీ చేస్తోంది. ఇంతకంటే ఒక్క యూనిట్ ఎక్కువైనా మొత్తం బిల్లు చెల్లించాలి. ప్రభుత్వం దీనిపై పొదుపు చర్యలు తీసుకుంటున్నప్పుడు ప్రజలు కూడా బాధ్యతగా ఉండాలి.

**వేసవిలో చిన్న చిట్కాలు పెద్ద లాభం :**
టీవీ అవసరం లేనప్పుడు రిమోట్‌తో కాకుండా పూర్తిగా పవర్ బంద్ చేయాలి. ఫోన్ ఛార్జింగ్ పూర్తయ్యాక ఛార్జర్‌ను ప్లగ్ నుంచి తీసేయాలి.
మార్కెట్లో ఏసీలు, కూలర్లు, ఫ్రిడ్జ్‌లు, ఎల్ఈడీ బల్బులను 1 నుంచి 5 స్టార్లతో విక్రయిస్తారు. వీటిలో 5 స్టార్ రేటింగ్ ఉన్నవి వాడితే విద్యుత్ ఆదా అవుతుంది.
ఫ్యాన్లను అవసరం ఉన్నప్పుడే వేసుకోవాలి. రిఫ్రిజిరేటర్‌లో దశలను కాలానుగుణంగా మార్చుకోవాలి. ఎల్ఈడీ బల్బులను వాడాలి.
ఏసీలను 25 నుంచి 28 డిగ్రీల మధ్య నడుపుకోవాలి. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక కంపెనీలు ఇన్‌వర్టర్, డ్యుయెల్ ఇన్‌వర్టర్ ఏసీలు లభ్యమవుతున్నాయి. వీటిలో మనం సెట్ చేసిన ఉష్ణోగ్రతకు రాగానే ఏసీలు ఆటోమెటిక్‌గా ఆఫ్ అవుతాయి. ఇలా బంద్ అవడం వల్ల విద్యుత్తు ఆదా అవుతుంది. వేసవికి ముందే ఏసీల ఫిల్టర్లను శుభ్రం చేయించుకోవాలి. ఏసీకి 2 నుంచి 5 గంటల వరకు టైమర్‌ను సెట్ చేసుకోవాలి.

## ప్రధాని పదవి చేపట్టేందుకు సిద్ధమే

-మొదటిపేజీ తరువాయి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

## కాళేశ్వరం బ్యారేజీలు..
## రూల్స్‌కు పాతరేసి ఇసుక మాఫియా: కేటీఆర్



**హైదరాబాద్:** కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్‌ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుంది అంటూ ఘాటు విమర్శలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ వేదికగా..'మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా?. నిబంధనలకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్సవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరం. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్‌పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదు. నిబంధనలు తుంగలో తొక్కి అన్నారం బ్యారేజీ పిల్లర్ల వద్ద ఇసుక తవ్వకాలు చేసి బ్యారేజీని ప్రమాదంలోకి నెడుతుంది రేవంత్ సర్కార్.. ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసే కుట్రే. పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుంది. తెలంగాణ వనరులను కాంగ్రెస్ పార్టీ ఎలా కొల్లగొడుతుందో చెప్పడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇది. కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదే. అందినకాడికి దోచుకో.. దొరికినకాడికి అమ్ముకో.. ఇవే తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలన సూత్రాలు. తెలంగాణను నిలువు దోపిడి చేస్తున్న కాంగ్రెస్ నాయకులారా.. ప్రజలు మీ భరతం పట్టే రోజు అతి దగ్గరలోనే ఉంది.. ఖబడ్దార్' అంటూ హెచ్చరించారు.

## సంపాదకీయం

# వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం, ప్రతి సంవత్సరం మార్చి 3న నిర్వహించ బడుతోంది. అంతరించిపోతున్న అడవి జాతుల సంరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2013, మార్చి 3 నుండి 14 వరకు బ్యాంకాక్‌లో జరిగిన జనరల్ అసెంబ్లీ16వ సమావేశంలో ప్రపంచ అడవి జంతుజాలం, వృక్షజాలం గురించి వేడుకలు జరుపుకునేందుకు, అవగాహన పెంచడానికి మార్చి 3 ను ప్రపంచ వన్యప్రాణి దినోత్స వంగా పేర్కొనడం జరిగింది.2013, డిసెంబరు 20న జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ దాని 68వ సెషన్ తీర్మానంలో, మార్చి 3న ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవాన్ని ప్రకటించింది. వన్యప్రాణుల అంతర్గత విలువను, పర్యావరణ, జన్యు, సామాజిక, ఆర్థిక, శాస్త్రీయ, విద్యా, సాంస్కృతిక, వినోద అభివృద్ధికి, మానవ శ్రేయస్సు కోసం వివిధ కార్యక్రమాలు చేయాలని తీర్మానించింది. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగైపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థక మవుతున్న నేపథ్యంలో.. వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతీ ఏటా అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపు తున్నాయి. వన్య ప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్యప్రాణులు, అరణ్యా ల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలా పాలు నిర్వహిస్తుం డటం కూడా వన్యప్రాణుల మనుగడుకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యం లోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించ డానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతం గల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్య ప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102. 1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. భారత దేశంలో వన్యప్రాణి సంరక్షణ కోసం 1972లో చట్టం ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా.. వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి. అంతర్జాతీ యంగా పులి చర్మానికి, గోళ్లకు, ఎముకలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో.. వేటగాళ్ల చేతిలో చిరుతల బలైపో తున్నాయి. స్వాతంత్య్రం వచ్చేనాటికి దేశవ్యాప్తంగా ఉన్న అడవుల్లో దాదాపు నలభై వేలకు పైగా ఉన్న పులులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కానీ 1972 నాటికే ఆ సంఖ్య మూడు వేలకు పడిపోయిం దంటే.. అప్పటి ప్రభుత్వాలు ఎంతటి నిర్లక్ష్య వైఖరి అవలంభించాయో స్పష్టంగా అర్థమవుతోంది. సాధారణంగా పులుల జనాభాను లెక్కించేందుకు ఇంతకు ముందు పాదముద్రలను గుర్తించడం ఒక్కటే మార్గం. అవి సంచరించే ప్రాంతాల్లో రహస్య కెమెరాలను ఏర్పాటు చేసి.. వాటి పాదముద్రలను సేకరించేవారు. అయితే ఇది చాలా కష్టంతో కూడు కున్న పని. కచ్చితమైన లెక్కకు ఆస్కారం కూడా తక్కువే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891 పులులు ఉండగా వాటిలో 2226 మన దేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతం పైగా మనదేశం లోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాత పడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా74 పులులు మరణించినట్టు లెక్కలు చెబుతున్నాయి. పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు. ారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంత మవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగైపోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాలలోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియ జేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతో పాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్ర మాలు నిర్వహిస్తారు.

# మానవత్వానికి ప్రతీక హెూలీ

ప్రతి సంవత్సరం ఫాల్గున శుద్ధ పౌర్ణమి రోజు హోలీ పండుగ జరుపుకుంటాం. పురాణ కథలతో పాటు హోలీ పండుగ వెనుక మరో పరమార్థం ఉంది. హోలీ పండుగను వసంత ఋతువు గమనంగా ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఇది చలికాలం వెళ్ళి ఎండాకాలం రంభానికి నాంది ప్రస్తావన వంటిది. ఇలా ఒక ఋతువు వెళ్ళి మరో ఋతువు వచ్చే సమయంలో ముఖ్యంగా శీతాకాలం 'చలి' వెళ్లిపోయి ఎండాకాలం 'వేడి' వచ్చే సమయంలో ఉష్ణోగ్రతల తేడా వల్ల చర్మం చిట్లుతుంది. రంగులు ఆ చిట్లటం వల్ల కలిగే చికాకును తగ్గిస్తాయి. ఈ పండుగని సత్యయుగం నుంచి జరుపుకుంటున్నట్లుగా హిందూ పురాణాలతో వివరించం డింది. హోలీ అంటే అగ్ని. అగ్నిచే పునీతమైనది అని అర్థం చెబుతారు. హోలీని హోలికా పౌర్ణిమగా కూడా పిలుస్తారు. ఇంకా హోలీ, కాముని పున్నమి. డోలికోత్సవముగా దేశ వ్యాప్తంగా ఆనందోత్సహాల మధ్య జరుపుకుంటారు. హోలీ పండుగ జరుపుకోవడానికి గల కారణాలు విభిన్న గాథలు ప్రచారంలో ఉన్నాయి. ఉత్తర భారతంలో ప్రధాన ఆహార ధాన్యమైన గోధుమలు కోతకు వచ్చే తరుణం. ఆ కోతల కోలాహలమే హోలీ అయిందని కొందరి అభిప్రాయం. దేశమంతా మార్చి 3న హోలీ వేడుకలు. పండుగను శ్రీకృష్ణుడు పెరిగి ప్రాంతాలై బృందావనంలో 16 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. శ్రీ కృష్ణుడు గోపికలతో తన చేష్టల దావరా పండుగగా ప్రసిద్ధికెక్కేలా చేశాడని నమ్ముతారు. కృష్ణుడు తన తల్లితో అతనికి నల్లని శరీర రంగు రాధ శీరం రంగు మధ్య వ్యత్యాసం గురించి, ఫిర్యాదు చేశాడని అంటారు. కృష్ణుడి తల్లి రాధా ముఖానికి రంగు పూయాలని నిర్ణయించిందని చెబుతారు. అధికారికంగా ఈ ఉత్సవాలు వసంత ఋతువులో అంటే ప్రేమ వికసించే మాసంలో జరుపుకుంటారు. పూర్వం రోజుల్లో ఈ పండుగనాడు రకరకాల పూవులను ఒకరిపై ఒకరు చల్లకుంటూ వారి సంతోషాన్ని పంచుకొనే వారుట. కాని రానురాను పూవుల స్థానంలో రకరకాల రంగులు వచ్చాయి. ఈ రంగులను నీళ్లలో కలిపి ఒకరిపై ఒకరు రంగులను ఇలా చల్లుకోవడం వల్ల ప్రేమతో పాటు సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని భావిస్తారు. వంగ దేశంలో డోలోత్సవాన్ని జరుపుకుంటారు. శ్రీకృష్ణునితో కలిసి గోపికలు ఆనాడు బృందావనంలో పూవులతో రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకున్నట్లుగా భావించి ఈ హోలీ పండుగనాడు శ్రీకృష్ణుడిని రాధను ఊయలలో పెట్టి ఢోలోత్సవాన్ని చేస్తారు. హోలీకా దహనం రాఓస రాజు హిరణ్య కశపుడు విష్ణు భక్తుడైన తన కుమారుడు ప్రహ్లాదుణ్ణి చంపాలపని అనుకుంటాడు. ఒకరోజు హిరణ్య కశపుడు తన సోదరి హోలికను పిలుస్తారు. ఆమెకున్న వరంతో ప్రహ్లాదుణ్ణి మంటలకు ఆహుతి చేయమని పూరమాయిస్తాడు. ఆ హోలిక తన సోదరుల్లోని కోరిక తీర్చడానికి ప్రహ్లాదుణ్ణి తన ఒడిలో కూర్చోబెట్టుకుని మంటలో దూకుతుంది. కానీ విష్ణుమాయ వల్ల హోలిక ఆ మంటలో కాలి బుడిదై పోతుంది. ప్రహ్లాదుడు మాత్రం సజీవుడై నిలుస్తాడు.

హోలిక దహనమైన రోజు కనుక హోలీ పండుగను చేసుకుంటారు. ఇది ప్రధానంగా చేప్పె కథ. హరోకథ కృతాయుగంలో రఘునాథుడు అనే సూర్యవంశపు మహారాజు ఉండేవాడు అతను జనరంజకంగా రాజ్యపాలన చేస్తూ ఉండగా కొందరు ప్రజలు వచ్చి హోలిక అనే రాక్షసి వచ్చి పిల్లలను బాధిస్తోందని మొరపెట్టుకున్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న నారద మహర్షి "మహారాజా హోలిక అనే రాక్షసి ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి రోజు పూజించాలి. అలా పూజించిన వారి పిల్లలను ఆ రాక్షసి ఏమీ చేయదు. కనుక రాజ్యంలో అందరిని వచ్చే ఫాల్గుణ పౌర్ణమి నాడు హోలికను పూజించమని ఆదేశించండి అని బాధలు తొలగిపోతాయి అన్నాడు. రాజ్యంలోని ప్రజలందరూ ఫాల్గుణ పూర్ణిమ రాత్రి బిడ్డలను ఇంటిలోనే ఉంచి హోలికకు పూజలు చేయాలని మహారాజు దేశించాడు. పగటి పూట జూచ చేసిన వారికి దుఃఖములు కలుగుతాయి. కనుక హోలికకు రాత్రే పూజలు చేయాలి. అలా ఈ హోలీ హోలిక పూజ వాడుకలోకి వచ్చిందని అంటారు. ఈ హోలిక ప్రహ్లాదుడిని చంపాలని అగ్నిలోకి ప్రవేశించి మాడిభగస్మం అయిందని అందువలన పిల్లల రక్షణకొరకు ఆమెను పూజించడం ఆచారంగా మారిందని పెద్దలు చెప్తారు. అలాగే హోలిక దహనానికి సంకేతంగా సంప్రదాయ భోగిమంటలను నిర్వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో రాక్షసుల పరాక్రమం హోలీక దహనంతో అంతమయిందని దీని అర్థం. వివిధ ప్రాంతాల్లో హోలీ వేడుకలు సాధారణంగా హోలీ అంటే రంగులు జల్లుకునే పండుగ అనే భావిస్తాము. కానీ మన దేశంలోని ఇతర రాష్ట్రాలలో దేవాలయాలలోనూ హోలీ పంగుగను నిర్వహిస్తారు. అలాగే కొనిన ప్రాంతాల్లో హోలీని అత్యంత వేడుకగా భిన్నంగా జరుపుకుంటారు. మన తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే హోలీ పండుగకు పూర్తి భిన్నంగా వేడుకలుజరుపుకునే ప్రదేశాలు వి కామదహనం హోలీ పుట్టుక వివరాల గురించి వేరొక కథ ఉంది. ఈ కథ ప్రేమ దేవుడైన కామదేవుడ గురించి తెలుపుతుంది. పార్వతి శివుని పెళ్లి చేసుకోవడానికి అతనిపై పూల బానం వదిలిన కామదేవుని శరీరానిన శివుడు నాశనం చేశాడు. తరువాత శివుడు తన త్రినేత్రాన్ని తెరిచి కామదేవుని శరారానిన బూడిద చేశాడు. శివుడు కామదేవుడిని మళ్లీ బతికిస్తాడు. కాని భౌతిక కాయం కంటే నిజమైన ఉగ్రేదపూరిత ప్రేమ ఆధ్యాత్మికతను తెలియజేసే మానసిక ప్రతిరూపంగా మాత్రమే బ్రతికిస్తాడు. ఈ సంఘటన వలన హోలీ రోజున భోగిమంటలు వేసి ఘనంగా జరుపుకుంటారు.

సంప్రదాయ వేడుకలు:

(మధుర–బృందావన్) కృష్ణుడు పుట్టిన మధురలోనూ చిన్న తనమంత గడిపిన బృందావనం లోనూ హోలీ పండుగ 40 రోజులు ముందు వసంత పంచమి నుంచి వేడుకలు జరుపుతారు. బృందావనంలోని బంకే బిహారీ ఆలయంలో వారం రోజులు ముందుగా మధురకు ఊరేగింపుగా తీసుకు వెళతారు. ఇది విశ్రామ్ ఘాట్ నుంచి ప్రారంభమవుతుంది. హోలీ గేట్ సమీపంలో పూర్తి అవుతుంది. హోలీ రోజు 7గంటలకు మధురలోని ద్వారకాదీష్ టెంపుల్ లో రంగులు వేయడంతో వేడుకలు ప్రారంభ మవుతాయి. పాటలు పాడుతూ భజనలు చేస్తారు. ఆ తర్వాత విశ్రామ్ ఘాట్ దగ్గర రంగులు జల్లుకుంటారు. ఏనుగులతో హోలీ (జైపూర్) ప్రతి సంవత్సరం ఇక్కడ హోలీని ఏనుగుల పండుగగా నిర్వహిస్తారు. ఏనుగులను అందంగా రంగురంగులతో వస్తాయి. ఆభరణాలతో అలంకరిస్తారు. ఏనుగులకు అందాల పోటీలను నిర్వహిస్తారు. జానపద నృత్యాలు చేస్తారు. ఒక పక్క ఏనుగులు మరో పక్క స్థానికులు, విదేశీయులు ఉండి టగ్ ఆఫ్ వార్ ను ఆడుతారు. ఓ సరదా ఉత్సవంగా ఈ పండుగను జరుపుకుంటారు. అయితే యానిమల్ రైట్స్ గ్రూప్ వారు అభ్యంతరం చెప్పడంతో 2012 నుంచి ఈ ఉత్సవాలను ఏనుగులలో కొంత తగ్గింది. మ్యూజికల్ హోలీ (ఢిల్లీ) ఢిల్లీలో హోలి పండుగ రౌడీల వ్యవహారంగా ఉంటుంది. ముఖ్యంగా పహార్గంజ్ సమీపంలో ఆ రోజు పిల్లలు పెద్దలు ఎవరు బయట అడుగుపెట్టినా రంగులతో ముంచెత్తుతారు. ఇక్కడ 40మందికి పైగా భారతీయులు ఇంటర్నేషనల్ ప్రదర్శన కారులు నాలుగు భాగాలుగా విడిపోయి హానికరం కాని రంగులన పంచిపెడుతూ ఉంటారు. అలాగే లస్సీ స్వీట్ ఫుడ్ ను కూడా అందిస్తారు. కశ్మీర్ సైనికుల పహారాలో తుపాకుల చప్పుళ్ళతో ఉద్రిక్తంగా ఉండే అందాల కశ్మీర్ లో సైనికులతో సహా అందరూ హోలీ రంగు నీటిని ఒకరి మీద మరొకరు చల్లుకుంటారు. ఈ వేడుకలను చూడడానికి పర్యాటకులు కూడా అధికంగా వస్తారు. ఈ వేడుకలకు వెళ్లే వారి కోసం ఆయా ప్రాంతాలలోని టూరిజం వారు ప్రత్యేక సదుపాయాలను కూడా అందిస్తున్నారు. మీరు కూడా ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరం హోలీకి అయినా పిల్లలతో సరధాగా ట్రిప్ కు ప్లాన్ చేసుకోండి.

లాథ్ మర్ హోలీ (హర్యానా) హర్యాణాలో దాదాపు ఇలాగే హోలీని జరుపుకుంటారు. దాని పేరు 'కరోర్ మార్' హోలీ క్కడ వదినలు, మరదళ్లు బావ లేదా మరిదిని బాగ కొడతారు. ఇది ఇక్కడి ప్రత్యేకత సంవత్సరమంతా వారు తమ మీద వేసిన జోకులను సెటైర్లకూ టీజింగులకు ఆ రోజు కసితీర్చుకుంటారన్న మాట. ఇది కేవలం కుటుంబమంతా తమ విభేదాలను మర్చిపోయి కలిసిమెలిసి జీవించడానికి చేసుకునే పండుగ అని, ఇది అనాదిగా వస్తున్న సంప్రదాయమని వారు చెబుతారు. ఇక్కడ ఇంకో విశేషం ఏమిటంటే లాల్ మార్ హోలీలా ఇక్కడ మగవారుడోలు తెచ్చుకోరు ఆడవారు కూడా కేవలం దెబ్బలు తగలకుండా కొట్టాలి అనుకోరు చేతికి ఏది దొరికితే దాంతో కొడతారు. మంగవారు కూడా అలాగే ఏది దొరికితే దాన్ని అడ్డుపెట్టుకోవచ్చు స్తంభాలు గోడలు తలుపులు, బీరువాలు ఇలా ఏదో ఒక ప్రదేశాన్ని చాటుగా చేసుకొని తప్పించుకోవచ్చు. లేదా ఆడవారి చేతితో తన్నులు తిన్నవచ్చు. సాంస్కృతిక హోలీ (శాంతినికేతన్–వెస్ట్ బెంగాల్) జసంత్ ఉత్సవ్ (స్ప్రింగ్ ఫెస్టివల్)ను బెంగాలీ ప్రముఖ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ శాంతినికేతన్ లో మొదలు పెట్టారు దానికి ప్రభావితులైన విశ్వవిఖ్యాత యూనివర్సిటీ విద్యార్థులు అప్పటి నుంచి పూలతోనూ రంగులతోనూ హోలీని జరుపుకోవడం మొదలు పెట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. రవీంద్రుని పాటలు పాడుతూ డాన్సులు చేస్తారు. బసంత్ ఉత్సవ్ బెంగాలీ చరిత్ర సంస్కృతిలో ఒక భాగంగా వెలుగొందుతోంది. ఇక్కడ జరిపే ఈ ఉత్సవ వేడుకలు అనేక మందిని దేశీ టూరిస్టులకు కూడా ఆకర్షించింది.

**జానపద హోలీ (పురూలియా, వెస్ట్ బెంగాల్):**

వెస్ట్ బెంగాల్ లో బసంత్ ఉత్సవ్ ను మూడు రోజులు చేస్తారు. జానపద పండుగగా వేడుకలు జరుపుకుంటారు. స్థానిక ప్రజలు రకరకాల జానపద పాటలు పాడుతూ డాన్సులు చేస్తారు. ఇందులో చేసే నృత్యం దర్చరీఝమూరే. నటువా నృత్యం ప్రధానమైనవి. పశ్చిమ బెంగాల్ ప్రాంతానికి ప్రత్యేకమైన బేల్ సంగీతకారులు పాటలు ఉంటాయి. గ్రామస్తులు తమను తాము నిలబెట్టుకోవడానికి సహాయపడే మార్గంగా ఈ వేడుకను నిర్వహిస్తారు. ఈ ప్రాంతానికి వెళ్ళడానికి కలకత్తాలో రైలు ఎక్కితే 5–6గంటలు పడుతుంది. రోడుడ రవాణా వాహనాలు కూడా ఉంటాయి. ఈ ఉత్సవాలను చూడడానికి పర్యాటకులు కూడా వస్తారు. వారు మూడు రోజులు ఉండడానికి టెంట్లను ఫోర్టబుల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ఉత్సవాలు జరుగుతాయి.

యోధుల హోలీ (వారియర్ హోలీ ఆనంద్ పూర్ సాహెబ్ పంజాబ్)

ఇక్కడ సిక్కుల గురువు గోబింద్ సింగ్ 1701 సంవత్సరంలో హోలీ ఉత్సవాలను నిర్వహించారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జరుపుకుంటున్న ఈ ఉత్సవాలను 'హోలా మొహల్లా' అని పిలుస్తారు. అయితే ఈ ఉత్సవాలు మిగిలిన ప్రదేశాలకు భిన్నంగా జరుగుతాయి. ఒకరిపై ఒకరు రంగులు వేసుకోరు. ఇక్కడ ప్రజలు చురుకుదనం శారీరక దారుఢ్య ప్రదర్శనలు జరుగుతాయి. కుస్తీ యుద్ధకళలు, కతితపోరాటాలు, సైనిక వ్యాయామాలు తలపాగ చుట్టుకునే విన్యాసాలు నిర్వహిస్తారు.

రాయల్ హోలీ (ఉదయ్ పూర్)

దుష్ట సంహారానికి చిహ్నంగా ఇక్కడ హోలీకా దహన్ దారుతో జరుపుకుంటారు. సంప్రదాయంగా వస్తున్న ఈ పండుగ రోజు మంటలు వేస్తారు. ఈ వేడుకల్లో ఉదయ్ పూర్ మేహర్ రాచరిక కుటుంబ సభ్యులు పాల్గొంటారు. ఈ ఉత్సవాలను రాజభవనం నుండి మానేక్ చెక్ వరకు సిటీ ప్యాలెస్లోనూ నిర్వహిస్తారు. దీనిలో రాయల్ బ్యాండ్ వాయిస్తారు. గుర్రాలు కూడా పాల్గొంటాయి. తరువాత సంప్రదాయ ప్రకారం పవిత్రమైన అగ్నిని వెలిగిసాతరు. హోలిక దిష్టిబొమ్మను దహనం చేస్తారు.

మురికి వాడల పిల్లలతో కలిసి హోలీ (మొబై) ధరియ ముంబైలోని అతిపెద్ద మురికి వాడ క్కడ ప్రజలు అన్ని మరికి వాడల్లా నిరుత్సాహంగా దరు. ముఖ్యంగా హోలీ ఇక్కడ అత్యంత ఆకర్షణీయంగా జరుపుకుంటారు. స్థానికులు వీరితో కలిసి ఒక సురక్షితమైన, స్నేహపూరిత వాతావరణంతో హోలీ జరుపు కుంటారు. దక్షిణ భారతంలో హోలీ (హంపి) దక్షిణ భారతంలో కొనిన ప్రాంతాల్లో హోలీ చాలా బాగా జరుపుకుంటారు. అయితే హోలీ ప్రధానంగా ఉత్తర భారతీయ ఉత్సవంగా వారు భావించడంతో కొన్ని ప్రాంతాల వారు జరుపుకోరు. దీనికి కారణం మతపరమైన అంశాలు, ఆలయ ఆధారాలపై వారు దృష్టి కేంద్రీకరిస్తారు. అయితే కర్ణాటకలోని హంపి దీనికి మినహాయింపు. ఇక్కడ ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఈ పట్టణం మొత్తం హోలీ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు విజయనగర సామ్రాజయ్య చిహ్నాలను బొమ్మలుగా చేయడం నృత్యాలు చేయడం రంగులు పూసుకోవడం స్వీట్స్ పంచుకోవడం చేస్తుంటారు. విదేశీ పర్యాటకులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని ఆనందిస్తారు. ఆ తరువాత అందరూ ఊరేగింపుగా రివర్ వరకు వెళ్ళి స్నానం చేసి రంగులను శుభ్రం చేసుకుంటారు.

**ఒరిస్సా...**

ఒరిస్సాలోని జగన్నాథ పూరీ ఆలయాలలో కృష్ణుడు రాధా విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు చేసి ఆ తర్వాత వేడుకలు ప్రారంభిస్తారు.

**గుజరాత్...**

గుజరాత్ లో పండుగను అత్యంత ఆనందోత్సహాల మధ్య జరుపుకుంటారు. చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా మంటలు వేసి దాని చుట్టూ చేరి నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ఆనందిస్తారు. అందరూ పెద్ద మైదానం లాంటి ప్రదేశం వద్ద గుమిగూడి సామూహికంగా కూడా మంటలు వేసాతరు. ఈ మంటల్లో ఇంటోల ఉన్న పాత చెక్క సామాన్లు తీసుకువచ్చి వేస్తారు.

**మహారాష్ట్ర...**

మహారాష్ట్రలో హోలిక దిష్టిబొమ్మను దహనం చేస్తారు. హోలీ వేడుకకు ఒక వారం ముందు యువకులు ఇంటింటికి తిరిగిపాత చెక్క సామాన్లు సేకరిస్తారు. ఉదయం వేసిన మంటలు సాయంత్రం దాకా మండుతూనే ఉంటాయి. అతిపెద్ద ఎత్తున మంటలకు ప్రత్యేకంగా చేసిన స్వీట్లను నైవేద్యంగా పెడతారు.

**మణిపూర్..**

మణిపూర్ లో ఓ ఆచారం ఉంది. మగ పిల్లలు ఆడ పిల్లలకు డబ్బులు ఇస్తేనే ఆడపిల్లలు వారి మీద రంగులు చల్లుతారు. రాత్రి సమయంలో చిన్న పెద్ద అందరూ కలిసి ఒకచోట చేరి మంటల చుట్టూ తిరుగుతూ నృత్యం చేస్తారు. ఇక్కడ వారం రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. చివరి రోజు కృష్ణుడి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారు. దేశమంతా ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజు హోలీ పండుగ జరుపుకుంటారు.

కొలనుపాక కుమారస్వామి
వరంగల్, సెల్: 9963720669

# హైదరాబాదీ ఆల్ రౌండర్ క్రికెటర్

భారత దేశంలో క్రికెట్ అంతగా ప్రాచుర్యం పొందని రోజుల్లోనే స్టైలిష్ క్రికెటర్‌గా తెరపైకి వచ్చిన సాటిలేని మేటి హైదరాబాదీ క్రికెట్ లెజెండ్ ఎం. ఎల్.జయసింహ. పదిహేనేళ్ల వయసులోనే హైదరాబాద్ జట్టు తరపున ఆంధ్రప్రదేశ్ జట్టుపై ఆడిన తొలి మ్యాచ్ లో తొంభై పరుగులు సాధించి, అందరి దృష్టినీ ఆకర్షించాడు. క్రికెట్ ప్రపంచంలో "కలివేటెడ్ స్టైలిస్ట్'గా గుర్తింపు పొందిన ఎం.ఎల్.జయసింహగా చిరపరిచితులైన మోటగానహళ్ళి లక్ష్మీనరసు జయసింహ సికింద్రాబాద్ లో 1939 మార్చి 3న జన్మించాడు. అయన చదువు సంధ్యలన్నీ ఇక్కడే సాగాయి, హైదరాబాద్ జట్టు తరఫునే ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో అరంగేట్రం చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.... ఇలా అన్ని అంశాల్లోనూ రాణించి ఆల్ రౌండర్‌గా సత్తా చాటుకున్నాడు. క్రికెట్లో ఇప్పటి రికార్డులతో పోల్చి చూస్తే జయసింహ రికార్డులు పెద్దగా అనిపించక పోవచ్చు. అయితే, అప్పటి పరిస్థితుల్లో ఆయన సాధించిన రికార్డులు తక్కు వేమీ కాదు. అప్పట్లో ఆధునిక క్రికెట్ కోచింగ్ సౌకర్యాలు అంతంత మాత్రమే. ఇప్పటిలా అప్పట్లో క్రికెటర్లకు ఆకర్ష ఆకర్షణీయమైన ఆదాయావకాశాలు ఉండేవి కాదు. అలాంటి పరిస్థితుల్లో రాణించడం అంత తేలిక కాదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో తొలి మ్యాచ్లోనే తొంభై పరుగులతో శుభారంభం చేసిన జయసింహ, ఆ తర్వాత మద్రాస్, మైసూరు జట్లతో ఆడిన మ్యాచ్లలో సెంచరీలు కొట్టాడు. అదే సీజన్లో రంజీ మ్యాచ్‌లలో పౌలర్‌గా కూడా రాణించి, ఇరవై వికెట్లు తీసి, 1959లో ఇంగ్లండ్‌కు వెళ్లిన భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించుకున్నాడు. లార్డ్స్ మైదానంలో తొలి అంతర్జాతీయ టెస్ట్ ఆడాడు. తొలి టెస్ట్ లో విఫలమైనా, ఆ తర్వాతి రెండు టెస్ట్ మ్యాచ్ లలోనూ రాణించి, క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఒక టెస్ట్ మ్యాచ్‌లో వరుసగా ఐదురోజులూ బ్యాటింగ్ చేసిన తొలి క్రికెటర్‌గా జయసింహ ఘనత సాధించాడు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి క్రికెటర్ జయసింహ అయితే, ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్ రవిశాస్త్రి. ఆస్ట్రేలియా జట్టుపై 1960లో కలకత్తాలో ఆడిన మ్యాచ్ లో జయసింహ తొలిరోజు ఆట ముగిసే సమయంలో బ్యాటింగ్ ప్రారంభించాడు. రెండో రోజు ఇరవై పరుగుల వద్ద ఉండగా, ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి మళ్లీ బ్యాటింగ్ అవకాశం వచ్చింది. నాలుగో రోజంతా బ్యాటింగ్ చేసి 59 పరుగులు చేశాడు. చివరిగా ఐదో రోజు 74 పరుగుల వద్ద ఔటయ్యాడు, రెండేళ్ల తర్వాత పాకిస్తాన్ జట్టుపై కాన్పూర్ లో ఆడిన టెస్ట్ మ్యాచ్ లో ఒక సింగిల్ రన్ కోసం తొందర పడి 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. తొలి నాళ్లలో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మన్‌గా ఉన్న జయసింహ, క్రమంగా ఓపెనర్‌గా ఎదిగాడు. ఓపెనర్‌గానే ఇంగ్లాండ్, శ్రీలంక జట్లపై సెంచరీలు చేశాడు. వెస్ట్ ఇండీస్ పై 1970 – 71 లో చివరి టెస్ట్ సిరీస్ ఆడిన జయ సింహ, జూనియర్లకు మార్గదర్శిగా ఉండేవాడు. ఆటలో జయసింహ ఇచ్చిన సలహాలు విలువైనవని మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ కొనియాడటమే ఇందుకు నిదర్శనం. మరో మాజీ కెప్టెన్ నవాబ్ మహమ్మద్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ (టైగర్ పటౌడీ) సైతం జయసింహ నాయకత్వంలో పలు మ్యాచ్ లు ఆడాడు. 'లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ బ్యాటింగ్ శైలిలో జయసింహనే గురువుగా పరిగణించేవాడు. క్రికెటర్ గా విరమించుకున్నాక కొన్నాళ్లు సెలెక్టర్‌గా, శ్రీలంక పర్యటనలో భారత జట్టుకు మేనేజర్ గా వ్యవహరించాడు. కొన్నాళ్లు కామెంటేటర్‌గానూ ఆటతో

# ఆకుతోట పల్లి లో జిసి కృపయ్య మెమోరియల్ వింగ్ చర్చి ప్రారంభం

ఆకుతోట పల్లి లో ఘనంగా 102 హోమ్ మిషన్ వేడుకలు

క్రైస్తవ సోదరులందరికీ ఎల్లవేళలా అండగా ఉంటా

ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని క్రైస్తవ సోదరులందరికీ ఎల్లవేళలా ఉండి తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు సోమవారం ఆకుతోటపల్లి గ్రామంలో 102 హోమ్ మిషన్ సెలబ్రేషన్స్. రెవరెండ్ జి సి కృపయ్య మెమోరియల్ వింగ్ చర్చి ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక సర్పంచ్ న్యాల పట్ల నరేందర్ రెడ్డి,ఎంబి జిసి అధ్యక్షులు ఐ పి ఆశీర్వాదం జిసి ప్రధాన కార్యదర్శి జీకే రూపస్. పాస్టర్ వరప్రసాద్ హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ మల్లురవి మాట్లాడుతూ ఆకుతోట పెల్లి గ్రామంలో 102 సంవత్సరాలు క్రిందట ఎంబి మిషన్ ప్రారంభం కావడం గొప్ప విశేషం అన్నారు . నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో దాదాపు సంఘాలు పెద్దవి ఉన్నాయని తెలిపారు ఆ సంఘాలన్నిటికీ ఒక ప్రధాన పాస్టర్ గా ప్రజలు నాకు బాధ్యతలు అప్పగించారని తెలిపారు. వాటన్నిటిని కాపడం కోసం ఏప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆమనగల్ మున్సిపల్ చైర్మన్



పత్య నాయక్ సర్పంచ్ న్యాల పట్ల నరేందర్ రెడ్డి కౌన్సిలర్ సుధీర్ మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ నిట్ట నారాయణ మాజీ సర్పంచ్ కె ప్రమోద్ కుమార్ సంఘ పెద్దలు జీకే లాజర్.బిన్నీ కే రామచంద్రయ్య. వార్డు సభ్యులు విజయ్ నరసింహ కాంగ్రెస్ నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి గుర్రం కేశవులు శ్రీనివాస్ గౌడ్ యాట నరసింహ జగన్ అలీం విజయ్ నాయక్ ఫరీద్ నాజర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన అంకిల్లా కృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ, మరణించడం జరిగింది .విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భాస్కర్ రావు యువసేన సభ్యుల ద్వారా వారి కుటుంబానికి 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు అంకిల్లా గెలవయ్య. అంకిళ్ల రవి, జూపల్లి భాస్కర్ రావు యువసేన అధ్యక్షుడు ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్నటువంటి వేతనాలు వెంటనే చెల్లించాలి

యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం యందు ఎంపీడీవో ఎన్ వెంకట్ రాములు కి వినతి పత్రాన్ని అందించడం జరిగినదిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత 4 నెలలుగా పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలు వెంటనే చెల్లించాలని జీవో నెం51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, పంచాయతీ సిబ్బందిని 2వ పియర్స్ లో గుర్తించాలని కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలి ఆన్లైన్లో పేర్లు నమోదు కాని కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలి ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 20 లక్షల నష్టపరియారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలని దీని అమలు పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలని అన్నారు మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలి అని అన్నారు 2011 జనాభా ప్రకారం కాకుండా అవసర ప్రాతిపదికన కార్మికులను తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేష్ మండల కార్యదర్శి శంకర్ అర్జున్ పరశురాములు వెంకటయ్య సాయమ్మ మంజుల కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఇండియా సర్వీసెస్ పోటీలకు ఎంపికైన వ్యాయామ ఉపాధ్యాయుడు.



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు నాగర్ కర్నూలు జిల్లా కు చెందిన నేనావత్ జాను ఎంపికైనట్లు తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోచ్ వసంత్ కుమార్ , మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 5 నుంచి 8 వరకు చండీగఢ్ లో జరిగే ఆల్ ఇండియా పోటీల్లో ఆయన పాల్గొననున్నారు. ప్రస్తుతం ఆయన వెల్దండ మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఆయన ఎంపిక పట్ల జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రమేష్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడ్గుల మండలశీ లోని నాగిళ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త వడ్డెమోని మహేష్ తండ్రి మరణించిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, వార్డ్ సభ్యులు చాట్ల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు పులికంటి మహేష్, పల్లేటి నర్సింహ్మా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లేటి నర్సింహ్మా, వడ్డమోని శివ కృష్ణ, వడ్డమోని కుమార్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**అగ్నిధార న్యూస్ ,( రామగుండం ):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం హైదరాబాద్‌కు విచ్చేయగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి కూడా హాజరై రాహుల్ గాంధీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం తెలిపారు. పార్టీ కార్యక్రమాల నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్ గాంధీ పర్యటనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతం, సంస్థాగత వ్యవహారాలు మరియు రాబోయే రాజకీయ కార్యాచరణపై నాయకులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## మార్చాల సమీపంలో రోడ్డు ఒకరి ఒకరికి తీవ్ర గాయాలు

గ్రామానికి చెందిన చాంద్ పాషా (65) మృతి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ స్టేజ్ దగ్గర రోడ్డు ప్రమాదం లో ఒకరు మృతి చెందారు, జడ్చర్ల నుండి వేగంతో వస్తున్న డీసీఎం టీవీఎస్ ఎక్సెల్ ఢీకొనడంతో ఎక్సెల్ పై వెనక కూర్చున్న వ్యక్తి మార్చాల గ్రామానికి చెందిన చాంద్ పాషా (65) అక్కడికక్కడే మృతిచెందగా మరొకరి కి తీవ్ర గాయాలు కావడంతో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువు శ్రీపాదరావు

: సీపీ అంబర్ కిషోర్ ఝా

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు గారి 89వ జయంతి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీపాదరావు రాష్ట్ర రాజకీయాల్లో చిరస్మరణీయ నాయకుడిగా, అజాత శత్రువుగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించి ప్రజాసేవలో విశిష్ట స్థానం సంపాదించారని తెలిపారు.కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆయన సర్పంచ్‌గా ప్రజా జీవితాన్ని ప్రారంభించి సమితి ఉపాధ్యక్షుడిగా, ఎల్ఎంబీ బ్యాంకు చైర్మన్‌గా వివిధ పదవుల్లో సేవలందించారని గుర్తుచేశారు. 1983 సంవత్సరం నుంచి వరుస విజయాలతో ప్రజల విశ్వాసాన్ని చాటుకున్న నాయకుడిగా నిలిచారని అన్నారు.1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో నక్సలైట్ల దాడిలో ఆయన మరణించడం రాష్ట్రానికి తీరని లోటుగా మారిందన్నారు. గ్రామ స్థాయి నుంచి ఎదిగి శాసనసభ స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడిగా శ్రీపాదరావు పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ పండుగ

**కల్వకుర్తి నియోజక వర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రంగుల పండుగ హోలీ సందర్భంగా కల్వకుర్తి నియోజక వర్గం ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన



అవసరం ఉందని తెలిపారు.హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరుకున్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ

తలకొండ పల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రంగుల పండుగ హోలీ సందర్భంగా తలకొండపల్లి మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని



తెలిపారు.హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి కోరుకున్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఖర్జూర పండ్లు పంపిణీ





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజక వర్గంలోని కల్వకుర్తి , కడ్తల్, ఆమనగల్, తలకొండపల్లి, మండలం లోని అన్ని గ్రామాలలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహాకారంతో నియోజక వర్గంలో నీ అన్ని మండలాల మరియు గ్రామాల ముస్లిం సోదరులకు కుటుంబ సభ్యులకు ఖర్జూర పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఖర్జూర పండ్లు పంపిణీ చేయడం జరుగుతుంది అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిధార http://www.agnidharanews.com నిజాల నిప్పు కణిక

# కె సి ఆర్ హయాంలోనే తెలంగాణలో సంక్షేమానికి స్వర్ణయుగం

**కడ్తాల్ లో ఆనవాయితీగా కె సి ఆర్ తో ముందస్తు హోళీ వేడుకల నిర్వహణ**

**కె సి ఆర్ చిత్రపటానికి రంగులు చల్లి హోళీ అభిమానాన్ని చాటిన మహిళలు**

**ప్రజాభిమానం ఉన్న నాయకుడు కేసీఆర్**

**సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండల కేంద్రంలో ముందస్తు హోళీ వేడుకలు కె సి ఆర్ చిత్రపటంతో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ , సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఏర్పాటుచేసిన ముందస్తు హోళీ వేడుకలలో కె సి ఆర్ చిత్ర పటానికి కేసీఆర్ అభిమానులు, మహిళలు,బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కేసీఆర్ చిత్రపటానికి రంగులు చల్లి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళా సంక్షేమ పథకాలు కె సి ఆర్ హయాంలోనే బాగున్నాయని, కేసిఆర్ జిందాబాద్ అంటూ,మళ్ళీ కేసీఆర్ ఏ కావాలి అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ హోళీ వేడుకలలో కేసీఆర్ అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కెసిఆర్ కి తమ అభిమానాన్ని చాటడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ,వార్డు సభ్యుడు



రవి నాయక్, ఉద్యమకారుడు లక్ష్మణ చారి,గురిగళ్ల రామచంద్రయ్య, మూడ అశోక్,మిర్యాణం సంతోష్, అమృతం పాండు, మహేష్ సురేష్ ప్రశాంత్ కరుణాకర్ రాఘవ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి భరోసా

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలశీ లోనీ మాదాయ పల్లి గ్రామ పంచాయతీ కి చెందిన మదిగట్ల గోవర్ధన్ రామస్వామి నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి సిమెంట్ బస్తాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం సర్పంచ్ గుళ్ళ సుధాకర్ వార్డ్ సభ్యులు మహేశ్వరి కళావతి, ప్రేమలత, సత్యనారాయణ గౌడ్, సుల్తాన్ గుళ్ళశేఖర్, లక్ష్మీనారాయణ, యాదయ్య, శ్రీశైలం, రాఘవులు, దశరథం భగవంతు ,మాజీ సర్పంచ్ రామస్వామి, యాదయ్య, వినోద్, పెంటయ్య, రాఘవేందర్, రామస్వామి రవి, మాధవులు, తది తరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం బర్కత్ పల్లి గ్రామ సర్పంచి బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేడి నవ్య రాజు, మలెయు వార్డ్ మెంబర్లు మొగిలి జంగయ్య, కోడెల సంతోష, గొడుగు అలివేలు శ్రీను, గొడుగు నర్సింహా, గొడుగు కొండల్, హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారికి కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, ఎనుముల శేఖర్ రెడ్డి, లచ్చిరాం, మార్కెట్ డైరెక్టర్ రాజశేఖర్ తదితరు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)" రాయికోడ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హస్నాబాద్, పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు వార్షిక పబ్లిక్ పరీక్షల దృష్ట్యా రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతయ్య చేతులమీదుగా విద్యార్థుల కు పరీక్షప్యాడ్ లను అందజేశారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు పవన్ కుమార్, తరసింగ్, ప్రసన్న, కవితకుమారి, ప్రశాంత్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు.ఈ సందర్భంగా బి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షలు జీవితంలో ఒక ముఖ్యమైన దశ అని ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ, మంచి మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకువస్తామని తెలిపారు.

# అర్జునగుట్టలో గుడుంబా తయారీపై పోలీసుల దాడి

**35 లీటర్ల గుడుంబా స్వాధీనం ముగ్గురిపై కేసులు**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):** గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన ప్రత్యేక దాడుల్లో భాగంగా అర్జునగుట్ట గ్రామంలో కోటపల్లి పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోటపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై రాజశేఖర్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామంలోని అనుమానిత ప్రాంతాల్లో దాడులు చేపట్టగా మొత్తం 35 లీటర్ల నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300 లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేసి తయారీ సామగ్రిని సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆకుదారి అనిల్ వద్ద 10 లీటర్లు, అట్టేలా మల్లయ్య వద్ద 15 లీటర్లు, ఆకుదారి సదువలి వద్ద 10 లీటర్ల గుడుంబా పట్టుబడింది. నిందితులపై సంబంధిత చట్టాల



ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, గ్రామాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా తయారీ వల్ల ప్రజల ఆరోగ్యం, కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ బుజ్జిబాబు, టీజీఎస్పీ కానిస్టేబుళ్లు మల్లేష్, సాయికృష్ణ, నరేష్ పాల్గొన్నారు

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన వెకురాల జంగయ్య గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు అందజేయడం జరిగింది,మాజీ సర్పంచ్ 1000 రూపాయలు, వార్డ్ సభ్యులు తోట శ్రీనివాస్, 1000 రూపాయలు మాజీ వార్డు సభ్యులు అశోక్ 1000 రూపాయలు, 6000 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ హైమావతి రమేష్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎండి అసత్ ఉపాధ్యక్షుడు శ్రీశైలం వార్డ్ మెంబర్స్ తోట శ్రీనివాస్ యాదవ్ సప్పిడి హుస్సేన్ గౌర్ల లింగం మాజీ ఉప సర్పంచ్ సప్పిడి చంద్రయ్య మాజీ వార్డ్ మెంబర్స్ గాజుల అశోక్ బోడ వెంకటయ్య పోలే ఎల్లయ్య పాండురంగయ్య బండ చంద్రయ్య నాయకులు దస్తగిరి కంఠం రామకృష్ణ ఐలయ్య జాంగిర్ రాములు పిప్పల రామకృష్ణ సత్యనారాయణ బోడ హుస్సేన్ సప్పిడి రాములు పైల్వాన్ రాఘవేందర్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటేలో హేమలత ప్రతిభ



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ మార్చి:02** ఇటీవల హైదరాబాదులో జరిగిన 69వ స్కూల్ గ్రేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఎన్ టి పి సి కి చెందిన హేమలత మాజీ ప్రతిభ కనబరిచింది. అండర్ 14 విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. కరాటే లో బ్లాక్ బెల్ట్ మూడో డాన్ కేటగిరి కి చెందిన హేమలత ఎంపీపీ సీనియర్ పాఠశాలలో హేమలత జిల్లాస్థాయి, రాష్ట్రీయ, జాతీయస్థాయి కరాటే పోటీలలో విశేషంగా రాణిస్తూ అనేక పతకాలను సాధించింది. జాతీయస్థాయి పోటీల్లో పథకాన్ని సాధించిన హేమలత మాజీ, ఆమె తండ్రి సుకదేవో మాజీలను రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, ఇతర ప్రజాప్రతినిధులు సత్కరించారు.

# సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించాలి

**డీఎల్‌సీని కలిసిన కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని కోరుతూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిప్యూటీ లేబర్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సింగరేణిలో ఏడవ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల గడువు 2025 డిసెంబర్ 26తో ముగిసిందని, అనంతరం కార్మికుల సమస్యలు పేరుకుపోయి పరిష్కారం కాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికులపై ఒత్తిడి పెంచుతున్నట్లు ఆరోపించారు. కార్మిక సంక్షేమం పరిరక్షణకు గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించడం అత్యవసరమని, ఈ విషయంపై సింగరేణి యాజమాన్యంతో చర్చించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని డిప్యూటీ లేబర్ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు కే విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో జాప్యం జరిగితే ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని కార్మిక సంఘాలకు సమాన బాధ్యతలు అప్పగిస్తూ కార్మిక సమస్యల పరిష్కారానికి యాజమాన్యం సమన్వయం చేయాలని డీఎల్‌సీ ద్వారా సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని గుండూర్ గ్రామానికి చెందిన నారయ్య మరియు పోతుగంటి భగవంతు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుల కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 చొప్పున ఇద్దరికి 6000 వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు, భూపాల్ రెడ్డి, రాజేందర్,బండి లక్ష్మయ్య, బీఆర్ఎస్ నాయకులు నాగేంద్రం, గోపాల్,జానీ, సాయి వెంకటయ్య, చిన్నయ్య, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల బకాయిలు.. స్కాలర్ షిప్‌లు వెంటనే చెల్లించాలి

**మార్చు 6న రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు బహిష్కరణ..కలెక్టరేట్ ముట్టడి**

**జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపు**

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని 16 లక్షల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజులు – స్కాలర్ షిప్ ల బకాయిలు చెల్లించాలని ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా తరగతిలో బహిష్కరించి కలెక్టరేట్లో, ఆర్డీవో, ఎంఆర్ఓ ఆఫీస్ ల వద్ద ప్రదర్శనలు చేయాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు.సోమవారం బషీర బాఘ్ ప్రెస్ క్లబ్ లో 18 బీసీ సంఘాల సమావేశం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిళ్ళ సతీష్, అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. వవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు 8వేల కోట్లుకు వెయ్యి కోట్లు కూడా ఇవ్వలేదు.

# లాభాలు సింగరేణికి. కన్నీళ్లు రైతులకు!

**సుందిళ్ల భూ నిర్వాసితుల గోడు పట్టని పాలకులు**

**నాలుగేళ్లుగా అందని పరిహారం..**

**అప్పుల ఊబిలో అన్నదాతలు బొగ్గు తవ్వకాలు జోరుగా..**

**న్యాయం చేయడంలో తీరు భారంగా!**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**ఒకవైపు నేల తల్లి పొట్ట చీల్చి కోట్లాది రూపాయల సంపదను వెలికితీస్తూ సింగరేణి సంస్థ లాభాల బాటలో పయనిస్తోంది. కానీ, అదే సంస్థ నమ్ముకున్న సుందిళ్ల గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు మాత్రం నాలుగేళ్లుగా కన్నీరు మున్నీరవుతున్నారు. భూములు అప్పగించి ఏళ్లు గడుస్తున్నా, నష్టపరిహారం చెల్లించడంలో అధికారులు చూపుతున్న నిర్లక్ష్యంపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిర్లక్ష్యపు నీడలో 'నష్టపరిహారం':**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిళ్ల గ్రామ పరిధిలోని వందల ఎకరాల భూములను సింగరేణి యాజమాన్యం బొగ్గు తవ్వకాల కోసం స్వాధీనం చేసుకుంది. భూములు ఇచ్చే సమయంలో 'త్వరలోనే పరిహారం చెల్లిస్తాం.. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం' అని అధికారులు ఇచ్చిన హామీలు నేటికీ కాగితాలకే పరిమితమయ్యాయి. 2022 నుంచి ఈ ప్రక్రియ పెండింగ్‌లో ఉండటం అధికారుల అలస త్వానికి నిదర్శనమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సంపద సృష్టిలో భాగస్వాములైనా.. బతుకు భారమే!**

సింగరేణి సంస్థ సుందిళ్ల భూముల్లో జోరుగా బొగ్గు వెలికితీస్తూ భారీ లాభాలను ఆర్జిస్తోంది. కోట్ల విలువైన ఖనిజం బయటకు వస్తోంది కానీ, ఆ భూమిని నమ్ముకున్న రైతు కుటుంబాలకు మాత్రం చిల్లిగవ్వ అందడం లేదు.

**ఆర్థిక ఇబ్బందులు:** సాగు భూమిని కోల్పోయి, ఉపాధి లేక రైతులు అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

**ప్రజాప్రతినిధుల మౌనం:** వినతిపత్రాలు ఇచ్చినా, ఆందోళన లు చేసినా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమమే!**

"మా భూములు పోయాయి, బతుకుదెరువు కోల్పోయాం. ఇప్పుడు పరిహారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాలా?" అని నిర్వాసితులు ప్రశ్నిస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని, అర్హులకు ఉద్యోగాలు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని సుందిళ్ల భూ నిర్వాసితులు హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా పరికిపండ్ల నరహరి జన్మదిన వేడుకలు

**గోదావరిఖని గాంధీనగర్‌లో సేవా కార్యక్రమాలు**




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి జన్మదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖని గాంధీనగర్ ప్రాంతంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.స్థానిక గాంధీనగర్‌లోని కొంకటి లక్ష్మణ్ నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో స్వీట్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. అనంతరం 36వ డివిజన్ పరిధిలో జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పరికిపండ్ల నరహరి సమాజ సేవకు అంకితభావం తో పనిచేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, నెరవట్ల రాయమల్లు, మైస మొగిలి పల్లె చిన్న రాజయ్య, కొలుగూరి వెంకటేష్, రామంచ, కొంకటి పులిబాబు, కొంకటి వెంకటేష్ కొంకటి సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### భారత్ నుంచి 180కి పైగా విమానాలు రద్దు



ఇజ్రాయిల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై యుద్ధం ప్రకటించడంతో పశ్చిమ ఆసియా గగనతలం అల్లకల్లోలంగా మారింది. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు పెరగడంతో శనివారం ఒక్కరోజే భారత్ నుంచి పశ్చిమ ఆసియా దేశాలకు వెళ్లాల్సిన సుమారు 180కి పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. గగనతలం మూసివేత, భద్రతా కారణాల దృష్ట్యా భారతీయ విమానయాన సంస్థలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. దేశీయ విమానయాన దిగ్గజాలు తమ సర్వీసులను పెద్ద ఎత్తున నిలిపివేశాయని తెలుస్తోంది. ఇండిగో అత్యధికంగా సుమారు 72 విమానాలను రద్దు చేసింది. ఇరాన్ మీదుగా గగనతల ఆంక్షలు ఉండటంతో అర్ధరాత్రి వరకు అన్ని సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఎయిర్ ఇండియా దాదాపు 31 సర్వీసులను రద్దు చేసింది. దుబారు, దోహా, రియాద్, జెద్దా వంటి నగరాలకు వెళ్లాల్సిన విమానాలు ఇందులో ఉన్నాయి. గల్ఫ్ దేశాలకు ప్రధాన ఆపరేటర్ అయిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పశ్చిమ దిశగా వెళ్లే అన్ని అంతర్జాతీయ సర్వీసులను నిలిపివేసింది. రోజుకు సగటున 110 సర్వీసులు నడిపే ఈ సంస్థ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. దుబారు, షార్జా వంటి నగరాలకు వెళ్లే విమానాలు ఈ యుద్ధ ప్రభావానికి లోనయ్యాయని, పలు సర్వీసులు రద్దయ్యాయని స్పైస్‌జెట్ వెల్లడించింది.

### ఎస్‌బిఐ యోనో యాప్ బ్లాక్ అవుతుందంటూ నకిలీ ప్రచారం




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యోనో యాప్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఓ నకిలీ సందేశం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆధార్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే మీ యోనో యాప్ బ్లాక్ అవుతుందని ఈ మెసేజ్‌లో హెచ్చరిస్తున్నారు. అయితే, ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇదొక మోసపూరిత సందేశమని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవడానికి ఓ ఏపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి, ఇన్‌స్టాల్ చేసుకోవాలని సైబర్ నేరగాళ్లు ఈ సందేశంలో కోరుతున్నారు. దీని ద్వారా వినియోగదారుల వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తస్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ఒకరకమైన ఫిషింగ్ స్కామ్ అని అధికారులు హెచ్చరిస్తున్నారు. వినియోగదారులను భయపెట్టి, వారి నుంచి సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడమే ఈ మోసం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. తాము ఎప్పుడూ కూడా ఈ-మెయిల్స్ లేదా ఎస్ఎంఎస్‌ల ద్వారా వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు అడగమని, అలాగే ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోమని కోరమని ఎస్బీఐ పలుమార్లు స్పష్టం చేసింది. వినియోగదారులు ఇలాంటి మోసపూరిత సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. యోనో యాప్‌ను కేవలం గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ వంటి అధికారిక మాధ్యమాల నుంచే డౌన్‌లోడ్ లేదా అప్‌డేట్ చేసుకోవాలని తెలిపింది. ఇలాంటి అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఒక్కరోజే రూ.25000 పెరిగిన వెండి,
# బంగారం ధరలకు రెక్కలు



పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో బంగారం ముడిపడి ఉంది. అంతే కాదు పెట్టుబడి పెట్టే వారు సైతం బంగారం సురక్షితమైన మార్గంగా చూస్తున్నారు. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండడం చాలా ముఖ్యం. గత కొద్ది నెలల నుంచి బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా పెరుగుతున్నాయి. ఇటీవల కాస్త తగ్గినట్లు కనిపించినా అమెరికా- ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు పసిడి ధరలను అమాంతం పెంచేశాయి. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ క్షిపణులతో విరుచుకపడడం, ఊహించని విధంగా ఇరాన్ ప్రతిదాడులు చేయడం ఇప్పుడు ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. దీంతో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. తులం బంగారం రేటు ఏకంగా రూ.7 వేల పైన పెరిగింది. అలాగే కిలో వెండి రేటు ఒక్కరోజే రూ.25000 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు ఒక్కరోజే 100 డాలర్ల పైన పెరిగింది. దీంతో ఔన్స్ గోల్డ్ రేటు 5278 డాలర్ల పైకి చేరి ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు ఒక్కరోజే 7.59 శాతం పెరిగింది. దీంతో ఔన్స్ వెండి రేటు 93.72 డాలర్ల పైకి చేరుకుంది. అమెరికా-ఇరాన్ యుద్ధం, ఇజ్రాయెల్ ఎంట్రీ వంటి కారణాలు బంగారం ధరలు పెరిగేందుకు కారణమయ్యాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు దేశీయ మార్కెట్ పై ప్రభావం చూపించాయి. హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఈరోజు 24 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు ఏకంగా రూ.7140 మేర పెరిగింది. దీంతో తులం బంగారం ధర రూ. 1,68,710 వద్దకు చేరుంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములపై రూ. 6,550 మేర పెరిగింది. దీంతో తులం రేటు రూ.1,54,650 వద్దకు చేరుకుంది. బంగారంతో పాటు వెండి రేటు సైతం భారీగా పెరిగింది. గత రెండు రోజులు స్థిరంగా కొనసాగుతూ వచ్చిన వెండిపై ఇరాన్-అమెరికా దాడులు ప్రభావం చూపించాయి. దీంతో ఒక్కరోజే కిలో వెండి రేటు రూ.25000 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ. 3,20,000 వద్దకు చేరుకుంది.

## ప్రాసెసింగ్ ఫీజూ తక్కువే.. 8.75 శాతం వడ్డీకే లోన్




వివిధ ఆర్థిక అవసరాలకు చాలా మంది బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకుంటున్నారు. బ్యాంకులు సైతం మెరుగైన క్రెడిట్ స్కోరు (750 పైన) ఉన్న వారికి తక్కువ వడ్డీ రేట్లకే ఈ రుణాలను ఇస్తున్నాయి.ఆన్‌లైన్లో కూడా వీటి కోసం అప్లై చేయవచ్చు. బ్యాంకులు కొన్ని సందర్భాల్లో పరిమిత కాలానికి స్పెషల్ వడ్డీ రేట్లను అందిస్తుంటాయి. అంటువంటి ఆఫర్ సమయాల్లో లోన్ కోసం దరఖాస్తు చేసుకుంటే తక్కువ వడ్డీ రేటుతో రుణాన్ని పొందవచ్చు. పేరున్న ప్రముఖ కంపెనీల్లో పని చేసే వారికి పర్సనల్ లోన్లపై వివిధ బ్యాంకులు తక్కువ వడ్డీ రేట్లు వసూలు చేస్తుంటాయి. అందుకే లోన్ కోసం దరఖాస్తు చేసే ముందు వివిధ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్లను, ప్రాసెసింగ్ ఫీజులను సరిపోల్చి చూసుకోవాలి. వ్యక్తిగత రుణాలపై వివిధ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్లు తెలుసుకుంటే తక్కువ వడ్డీ వసూలు చేసే బ్యాంకులో లోన్ తీసుకోవచ్చు. ప్రస్తుతం అన్ని బ్యాంకుల్లోకెళ్ల బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంక్ అత్యల్ప వడ్డీ రేటు ఆఫర్ చేస్తున్నాయి. ఈ రెండు బ్యాంకుల్లో పర్సనల్ లోన్ వడ్డీ రేట్లు 8.75 శాతం నుంచే మొదలవుతున్నాయి. అలాగే ఇందులో ప్రాసెసింగ్ ఫీజు సైతం 1 శాతం వరకే ఉంది. మంచి క్రెడిట్ స్కోర్ ఉన్న వారు కనిష్ఠ వడ్డీ రేటుకే లోన్ పొందవచ్చు. యాక్సిస్ బ్యాంకులో పర్సనల్ లోన్ వడ్డీ రేట్లు 9.50 శాతం నుంచి మొదలవుతున్నాయి. ఇందులో ప్రాసెసింగ్ ఫీజు 2 శాతం వరకు ఉంటుంది.పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో వడ్డీ రేటు 9.60 శాతం నుంచి ప్రారంభమవుతుండాగ ప్రాసెసింగ్ ఫీజు 1 శాతం వరకు ఉంది.సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వడ్డీ రేటు 9.65 శాతం నుంచి మొదలవగా 1 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీజు ఉంది. కెనరా బ్యాంకులో వడ్డీ రేటు 9.70 శాతం నుంచి మొదలవగా ప్రాసెసింగ్ ఫీజు 0.5 శాతంగా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో వడ్డీ రేటు 9.95 శాతం నుంచి వడ్డీ మొదలవుతుండగా ప్రాసెసింగ్ ఫీజు 2 శాతం వరకు ఉంటుంది. యూకో బ్యాంకులో వడ్డీ రేటు 9.95 శాతం నుంచి ప్రారంభమవుతుండగా ప్రాసెసింగ్ ఫీజు 1 శాతం వరకు ఉంది.

## ఒలింపిక్ విజేత కలకు అడ్డుపడుతున్న యుద్ధం..
# భారత బృందానికి సారథి అతడే.!



పశ్చిమాసియాలో యుద్ధం ప్రభావంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధు కీలక టోర్నీకి దూరం కానుంది. ఇరాన్ క్షిపణుల దాడులతో వణికిపోతున్న దుబాయ్‌కు విమాన రాకపోకలు నిలిచిపోయన నేపథ్యంలో ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో సింధు ఆడడంపై సందేహాలు నెలకొలన్నాయి. ఈ ఏడాదైన టైటిల్‌లో మురవాలనుకున్న తెలుగు తేజం కలలు కల్లలయ్యే లా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో భారత బృందానికి లక్ష్య సేన్ సారథ్యం వహించే అవకాశముంది. బ్యాడ్మింటన్ ఆటలో ఆల్ ఇంగ్లండ్ టోర్నమెంట్ చాలా ప్రసిద్ధి. ఈసారి బర్మింగ్‌హమ్ వేదికగా మార్చి 3వ తేదీ నుంచి ఈ సూపర్ 1000 టోర్నీ ప్రారంభమవ్వనుంది. మంగళవారం నుంచే ఈవెంట్ షురూ కానున్నందున భారత బృందంలోని పలువురు ఇంగ్లండ్ చేరుకున్నారు. పురుషుల సింగిల్స్ స్టార్ లక్ష్య సేన్, ఆయుష్ శెట్టి.. డబుల్స్ ద్వయం సాత్విక్ -- చిరాగ్.. మిక్స్‌డ్ డబుల్స్ ప్లేయర్లు ధ్రువ్ కపిల, తనీశ క్రాస్టో.. రోహన్ కపూర్, రుత్వికా శివాని గద్దెలు కొందరు ఇతర మార్గాల్లో(ఆఫ్రికా, సింగపూర్ మీదుగా) బర్మింగ్‌హమ్‌లో దిగారు. సింధు మాత్రం కోచ్ ఇర్వన్‌స్యాహ్ అది ప్రటమాన్ సహా దుబాయ్‌లో చిక్కుకుపోయింది. గల్ఫ్‌లో యుద్ధం తీవ్రతతో నెలకొలన్న పరిస్థితుల వల్ల తాము సురక్షిత ప్రదేశంలో ఉన్నామని, ఇక్కడ భయానక పరిస్థితులు ఉన్నాయని ఆమె ఎక్స్ పోస్ట్‌తో తాను దుబాయ్‌లోనే ఉండిపోయాననే విషయాన్ని పంచుకుంది. ఇరాన్ క్షిపణుల దాడుల కారణంగా దుబాయ్ గగనతలాన్ని మూసేయడంతో విమాన రాకపోకలు నిలిచిపోయాయి. దాంతో.. తెలుగు తేజం ఆల్ ఇంగ్లండ్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఇంగ్లండ్‌కు వెళ్లలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య దుబాయ్‌లోని పరిస్థితులను క్షుణ్ణంగా గమనిస్తోంది. సింధు సహా అక్కడ చిక్కుకుపోయిన క్రీడాకారులను ఇతర మార్గాల్లో సురక్షింతగా తరలించేందుకు ప్రయత్నిస్తోంది. తొలి రౌండ్‌లో థాయ్‌లాండ్ షట్లర్ సుపానిద కటేథోంగ్‌తో సింధు తలపడాల్సింది. కానీ, ప్రస్తుతం తను టోర్నీ సమయానికి ఇంగ్లండ్ చేరకుంటుందా? అంటే.. ఔనని కచ్చితంగా చెప్పలేం.

**ఆ ఇద్దరే విజేతలు..**

ఇప్పటివరకూ ప్రకాశ్ పదుకొనే(1980లో), పుల్లెల గోపిచంద్(2001లో).. ఈ ఇద్దరు మాత్రమే ఆల్ ఇంగ్లండ్ టోర్నమెంట్‌లో ఛాంపియన్‌గా నిలిచారు. ఆ తర్వాత సైనా నెహ్వాల్(2015లో), లక్ష్య సేన్(2022లో) టైటిల్‌కు చేరువగా వచ్చినప్పటికీ రన్నరప్‌గా వెనుదిరిగారు.

### అచ్చం కోహ్లీని తలపించిన శాంసన్.. ఒక్క ఇన్నింగ్స్‌తో ఇరువురికి న్యాయం..!

క్వార్టర్ ఫైనల్ లాంటి మ్యాచ్‌లో ఓపెనర్ సంజూ శాంసన్ శివాలెత్తిన తీరుపై మాజీ ఆటగాళు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈడెన్ గార్డెన్స్‌లో విధ్వంసక ఆటతో చివరిదాకా నిలబడి భారత్‌ను గెలిపించిన హీరో సంజూను ఆకాశానికెత్తేస్తున్నారు. మాజీ పేసర్ ఇర్ఫాన్ పఠాన్ సైతం శాంసన్‌ను ఎంతో మెచ్చుకున్నాడు. భారీ ఛేదనలో ఆరంభంలోనే రెండు వికెట్లు పడినా.. అదరక బెదరక చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన శాంసన్ తన ఆటతో విరాట్ కోహ్లీని గుర్తు చేశాడని ఇర్ఫాన్ పేర్కొన్నాడు. చావోరేవో పోరులో భారత జట్టును గట్టెక్కించిన సంజూ శాంసన్ ఒక్కసారిగా నెట్టింట సెన్సేషన్‌గా మారిపోయాడు. వరల్డ్‌కప్‌లో లీగ్ దశలో బెంచ్‌కే పరిమితమైన ఈ కేరళ బ్యాటర్.. కీలక మ్యాచ్‌లో తన సత్తా చాటాడు. ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్ బౌలర్లను ఉతికేసి అజేయ అర్ధ శతకంతో భారత్‌ను సెమీస్‌కు తీసుకెళ్లాడు. 196 పరుగుల ఛేదనలో శాంసన్ ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో విరాట్ కోహ్లీని తలపించాడని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. 'ఈడెన్ గార్డెన్స్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో సంజూ శాంసన్ తన సామర్థ్యానికి న్యాయం చేశాడు. విన్నింగ్ షాట్ కొట్టిన తర్వాత అతడు మైదానంలోనే కూలబడి..ఆకాశంకేసి చూస్తూ చేసుకున్న సెలబ్రేషన్ అతడెంత గొప్పవాడో చాటింది. మనం చాలాసార్లు శాంసన్ బ్యాటింగ్ గురించి మాట్లాడుకున్నాం. ఈసారి అతడు 20 ఓవర్లు వికెట్ కాపాడకుంటూ విధ్వంసరచన చేవాడు. ఇది అతడి పిట్‌నెస్‌కు నిదర్శనం. నువ్వు మ్యాచ్‌ను ముగించిన తీరు మాకు.. విరాట్ కోహ్లీని గుర్తు చేసింది. పవర్ ప్లేలో అతడు.. 20, 25, 28 పరుగుల వద్ద ఉన్నప్పుడు గేర్ మార్చి బౌండరీలు రాబట్టిన తీరును ఆతృతగా గమనించాను. దాదాపు 200ల లక్ష్యాన్ని ఛేదిస్తున్నప్పుడు మాస్టర్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంటుంది. కొన్నేళు గా విరాట్ కోహ్లీ నుంచి మనం అలాంటి ఆటే చూశాం.

## స్పోర్ట్స్

## అదే జరిగితే భారత్‌కు చుక్కెదురే!



టీ20 ప్రపంచకప్ 2026 తుది దశకు చేరింది. తొలి సెమీఫైనల్లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్.. రెండో సెమీఫైనల్లో భారత్-ఇంగ్లండ్ అమీతుమీ తేల్చుకుంటాయి. తొలి సెమీస్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా మార్చి 4వ తేదీ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. రెండో సెమీఫైనల్ ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా రాత్రి 7 గంటలకే మొదలవుతుంది. ఈ మ్యాచ్‌లకు వరుణుడు నుంచి ఎలాంటి ముప్పు లేనప్పటికీ.. ఏదైనా కారణం? చేత రద్దైతే పరిస్థితి ఏంటని అభిమానులు చర్చించుకుంటున్నారు. వాస్తవానికి ఈ నాకౌట్ మ్యాచ్‌లకు ఐసీసీ రిజర్వ్ డే కేటాయించింది. షెడ్యూలైన రోజు మ్యాచ్ జరుగకపోయినా లేక పాక్షికంగా జరిగి ఆగిపోయినా, ఆగిన చోటి నుంచి మరుసటి రోజు మ్యాచ్‌ను కొనసాగిస్తారు. ఒకవేళ రిజర్వ్ డేలో కూడా మ్యాచ్ సాధ్యపడకపోతే మాత్రం సూపర్-8 దశలో మెరుగైన ఫలితాలు సాధించిన జట్టు ఫైనల్స్‌కు చేరుకుంటుంది. ఈ లెక్కన తొలి సెమీఫైనల్ ఏ కారణంగా అయినా రద్దైతే, సూపర్-8లో గ్రూప్-1 టాపర్‌గా ఉన్న సౌతాఫ్రికా ఫైనల్‌కు వెళ్తుంది. న్యూజిలాండ్ ఇంటిముఖం పడుతుంది. రెండో సెమీఫైనల్ ఏ కారణంగా అయినా రద్దైతే, సూపర్-8లో గ్రూప్-2 టాపర్‌గా ఉన్న ఇంగ్లండ్ ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. టీమిండియా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. కాబట్టి, ఏ కారణంగా కూడా సెమీస్ రద్దు కాకూడదని ప్రతి భారతీయుడు కోరుకుంటున్నాడు.







## 'పోలీస్ కంప్లైంట్' నుంచి మెలోడియస్ సాంగ్ విడుదల

సౌత్ ఇండియన్ టాలెంటెడ్ నటి వరలక్ష్మి శరత్ కుమార్ మరియు వెర్సటైల్ యాక్టర్ నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'పోలీస్ కంప్లైంట్'. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుండి "ప్రేమ ఓ ప్రేమ" అనే బ్యూటిఫుల్ మెలోడియస్ సాంగ్‌ను సీనియర్ జర్నలిస్టు ప్రభు లాంచ్ చేశారు.

యూత్‌ను ఆకట్టుకునే 'ప్రేమ ఓ ప్రేమ'

వరలక్ష్మి శరత్ కుమార్ -- నవీన్ చంద్ర జంటపై చిత్రీకరించిన ఈ ప్రేమ గీతం అన్విక ఆడియోస్ ద్వారా విడుదలైంది. ఈ పాటకు సుధాకర్ మారియో అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. "ఈ పాట యూత్‌కు బాగా నచ్చుతుందని, ట్రెండింగ్ హిట్ సాంగ్స్‌లో ఇది కూడా ఒకటిగా నిలుస్తుందని" ధీమా వ్యక్తం చేశారు.

52 మంది సీనియర్ నటులతో భారీ యాక్షన్ థ్రిల్లర్

అవుట్ అండ్ అవుట్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సుమారు 52 మంది సీనియర్ ఆర్టిస్టులు నటించడం విశేషం. ముఖ్యంగా వరలక్ష్మి శరత్ కుమార్, నవీన్ చంద్ర, రాగిణి ద్వివేదిల పాత్రలు వారి గత చిత్రాలకు భిన్నంగా, పవర్‌ఫుల్‌గా ఉంటాయని చిత్ర బృందం తెలిపింది. ఎస్.ఎన్. హరీష్ సినిమాటోగ్రఫీ, డ్రాగన్ ప్రకాష్--రవితేజ అందించిన ఫైట్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

త్వరలోనే ప్రేక్షకుల ముందుకు..

యాక్షన్, కామెడీ, రొమాన్స్ మరియు హారర్ అంశాల కలయికతో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారు.

నటీనటులు: వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, ఆదిత్య ఓం, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, పృథ్వి, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్ తదితరులు.




## ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్ధవంతంగా ఉంటుంది

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించగా.. ఇందులో వరలక్ష్మి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకి విచ్చేసిన స్వప్న దత్ గారికి నందిని గారికి సిమ్రన్ గారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. బాలయ్య గారికి నాని గారికి, అడివి శేష్ గారికి, ష్ సమంత గారికి, నయనతార గారికి, గోపి గారికి, బన్నీ వాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమాలో పనిచేసిన టెక్నీషియన్స్, నటీనటులకు పేరుపేరునా కృతజ్ఞతలు. తమన్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మా నటీనటులు లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది .ప్రకాష్ రాజ్ గారు, ప్రియమణి గారు నా విజన్ ని మరో స్థాయికి తీసుకువెళ్లారు. తమ పాత్రలకు ప్రాణం పోశారు. ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్ధవంతంగా ఉంటుంది. మా సినిమాకి వెన్నుముకగా నిలిచిన ఈటీవీ యాజమాన్యానికి కృతజ్ఞతలు. పూజ చాలా కంట్రోల్ గా చేసింది. ఈ సినిమాతో మా నాన్నగారి ని గర్వపడేలా చేస్తానని నమ్ముతున్నాను. రాధిక గారి సపోర్ట్ ని మర్చిపోలేను. ఫ్యామిలీ అందరికీ థాంక్యు. మా ఆయన నిక్ సపోర్ట్ తోనే ఈ జర్నీ స్టార్ట్ అయ్యింది. ఆయన ప్రతి అడుగులో ఎంతగానో ప్రోత్సహించారు. హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ నిక్. ఈ సందర్భంగా ప్రవీణ్ కి థాంక్యూ చెప్పాలి. తన కారణంగా డైరెక్షన్ స్టార్ట్ చేశాను. స్త్రీలని గౌరవించడం మనందరి కర్తవ్యం. అలాంటి మంచి సందేశం ఉన్న సినిమా ఇది. సోషల్ మెసేజ్ తో పాటు ఎంగేజింగ్ గా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా నాకు చాలా గొప్ప ప్రేమ అభిమానాన్ని ఇచ్చారు.



## హృతిక్ వల్లే సినిమా వెనక్కి వెళ్లిందా?

'హృతిక్ రోషన్'కి ఇండియా వ్యాప్తంగా గుర్తింపును తీసుకువచ్చిన చిత్రాలలో క్రిష్ సిరీస్ ప్రథమ స్థానంలో ఉంటుంది. ఇప్పటివరకు ఈ సిరీస్ నుండి మొత్తం మూడు సినిమాలు వచ్చాయి. అందులో మొదటి రెండు అద్భుతమైన విజయాలను అందుకున్నాయి. మూడవ సినిమా భారీ విజయాన్ని అందుకోకపోయినా ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. క్రిష్ 3 విడుదల అయిన తర్వాత నుండే హృతిక్ 'క్రిష్ 4'పై చాలా కాన్సన్ట్రేషన్ పెట్టాడు అని, త్వరలోనే ఈ సినిమాను స్టార్ట్ చేస్తాడు అని అనేక సార్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ సినిమాను మాత్రం మొదలు పెట్టలేదు. ఎట్టకేలకు కొన్ని రోజుల క్రితం ఈ సినిమా స్టార్ట్ కాబోతున్నట్లు పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. దానితో ఈసారైనా ఈ సినిమా స్టార్ట్ అవుతుంది అని చాలామంది అనుకున్నారు. కానీ ప్రస్తుతానికి ఈ సినిమా పనులను పక్కనపెట్టి ఓ సౌత్ ప్రొడక్షన్ హౌస్లో సినిమా చేయడానికి ఈ నటుడు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. కేజీఎఫ్, కాంతారా, సలార్ వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ బ్యానర్లో ఓ సినిమాకు ఈ హీరో కమిట్ అయినట్లు, క్రిష్ 4 సినిమాకు సంబంధించిన కథ ఇంకా ఫైనల్ కాలేదు అని, దానితో సౌత్ బ్యానర్లో ఓ సినిమా చేసి ఆ తర్వాత క్రిష్ 4ను స్టార్ట్ చేసే ఆలోచనలో హృతిక్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరి ఈ బాలీవుడ్ నటుడు నెక్స్ట్ ఏ మూవీతో ప్రేక్షకులను పలకరిస్తారో చూడాలి. హృతిక్ కొంతకాలం క్రితమే వార్ 2 అనే చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ కూడా నటించాడు. భారీ అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది.



## ఆ చెత్త వార్తల వెనుక పెద్ద కుట్రే ఉంది

సినిమా ఇండస్ట్రీలో దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న నటి అదితి రావు హైదరీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద జరుగుతున్న దాడిపై వినూత్నంగా స్పందించారు. కేవలం నటన మీద మాత్రమే దృష్టి పెట్టే అదితి, ఈసారి పరిశ్రమలోని టాక్సిక్ కల్చర్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సోషల్ మీడియాలో సెలబ్రిటీల గురించి వచ్చే వార్తల్లో చాలా వరకు డబ్బులు ఇచ్చి చేయించే దుష్ప్రచారం చేయాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో కావాలని ఒక ఎజెండాతో తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నారని, అవి చూసినప్పుడు తనకు చాలా ఆశ్చర్యంగా ఉంటుందని ఆమె చెప్పారు. "నా గురించి కూడా కొన్నిసార్లు చెత్త వార్తలు వస్తుంటాయి. కానీ వాటి వెనుక ఏదో ఒక ఉద్దేశం ఉంటుందని నాకు తెలుసు, అందుకే వాటిని లైట్ తీసుకుంటాను. నన్ను తొక్కేయాలని చూసినా పట్టించుకోలేదు" అని ఆమె పేర్కొన్నారు. ఒకప్పుడు హీరో హీరోయిన్లు అంటే ప్రేక్షకులకు ఒక రకమైన ఆసక్తి, రహస్యం ఉండేవి. కానీ ఇప్పుడు డిజిటల్ విప్లవం వల్ల నటుల గురించి ప్రతి చిన్న విషయం బయట ఉండటంతో వారి చుట్టూ ఉండే ఆ మిస్టరీ మాయమైపోయిందని అదితి అభిప్రాయపడ్డారు. అతిగా సమాచారం అందుబాటులో ఉండటం కూడా ఒక భారం లాంటిదేనని ఆమె అన్నారు. విమర్శలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ఎలా ఉండాలో అదితి తన తల్లి దగ్గర నేర్చుకున్నట్లు తెలిపింది "ఎవరైనా మన గురించి చెడుగా మాట్లాడుతున్నారంటే, ఆ సమస్య వారి వ్యక్తిత్వంలోనే ఉంది అని నా తల్లి ఎప్పుడూ చెబుతుంటారు. ఆ ఆలోచనే నన్ను ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుతుంది" అని అదితి తన మనసులోని మాటను పంచుకున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com